RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్

సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :03 సంచిక :321 ఆదివారం 08 ఫిబ్రవరి 2026 పేజీలు -8 వెల రూ 5-00

## పార్టీపై కసరత్తు
# తీవ్రం చేసిన కవిత



హైదరాబాద్, ఫిబ్రవరి 8:తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకోబోతోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత బిఆర్ఎస్ పార్టీపై, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె, బీసీల పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఎన్నడూ చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీసీ సామాజిక వర్గం ఆ పార్టీకి ఓటు వేయాలో వద్దో ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారుబీఆర్ఎస్ వైఖరిపై విమర్శలు: ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం అస్సలు కనిపించడం లేదని, ఆ పార్టీ నాయకులు కింది స్థాయిలో అసలు యాక్టివ్‌గా లేరని కవిత ఎద్దేవా చేశారు.'కృష్ణార్జునులు లాంటి పెద్ద నాయకులు రాష్ట్రమంతా ఎందుకు పర్యటించడం లేదు? వారిని గాలికి వదిలేశారా?" అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన వ్యక్తికి టికెట్ - మిగతా5లో

రిపోర్టర్లు కావలెను
అక్షర సవాల్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న 'అక్షర సవాల్' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో రిపోర్టర్లు కావాలి.
జిల్లాల వారిగా అనుభవజ్ఞులైన అడ్వర్టైజింగ్ మేనేజర్లు, ఆఫీసర్లు కావలెను
ఇంకెందుకు ఆలస్యం...
9347332442 నంబర్‌కు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

## సాగులో ఉన్న భూములకే
# రైతు భరోసా

### వచ్చే యాసంగి నుంచే కొత్త విధానం!



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా వచ్చే యాసంగి నుంచే కొత్త విధానం శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా సాయం సర్వే , గ్రౌండ్ ట్రూత్ వివరాలతో పెట్టుబడి సాయం ఇచ్చే యోచనలో సర్కారు వానాకాలం డేటానే ప్రామాణికం.


**ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన సర్వే వివరాలు:**

రాష్ట్రంలో ఉన్న పట్టా భూమిలో 20 లక్షల ఎకరాల్లో సాగు తేడా,త్వరలోనే ప్రభుత్వానికి అగ్రికల్చర్ వర్సిటీ తుది నివేదిక తెలంగాణ రాష్ట్రంలో 'రైతు భరోసా' పంపిణీపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నది. ఇకపై పట్టా ఉన్న ప్రతి భూమికీ కాకుండా, వాస్తవంగా సాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని యోచిస్తున్నది. రాబోయే యాసంగి సీజన్ నుంచే ఈ కొత్త నిబంధనలను అమలు చేసేందుకు కసరత్తు వేగవంతం చేసింది. వానాకాలం సీజన్‌లో జరిగిన సాగు వివరాలను ప్రాతిపదికగా తీసుకొని, అర్హులైన రైతులకు నగదు జమ చేయాలని భావిస్తున్నది. కేవలం కాగితాల్లో ఉన్న లెక్కలకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతను ప్రభుత్వం రంగంలోకి దించింది. అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన శాటిలైట్ మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది.రాష్ట్రంలో ఉన్న పట్టాభూమిలో 8--12% సాగులో తేడా 20 లక్షల ఎకరాలు,కనిపిస్తున్నట్టు తేలింది. శాటిలైట్ సర్వే వివరాలను సర్కారుకు అగ్రికల్చర్ యూనివర్సిటీ త్వరలోనే అందించనున్న నేపథ్యంలో ఈ డేటా కీలకంగా మారునున్నది. శాటిలైట్ ఆధారిత మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించడంతోపాటు గ్రౌండ్ లెవెల్‌లో పక్కాగా గుర్తించి, అర్హులకు మాత్రమే సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది.

**20 లక్షల ఎకరాలు ఖాళీ:** - మిగతా3లో

## సిండికేట్లు....
# మద్యం దందా

- బెల్ట్ షాపులకు డోర్ డెలివరీ సర్వీస్...?
- అధిక ధరలతో బెల్ట్ దందాల జోరు
- సామాన్యుడు బేజారు
- కిరాణం షాపుల మాటున మద్యం అమ్మకాలు
- ఎక్సైజ్ శాఖ మాత్రం "మామూలు" గా చూసినా చూడనట్టే





**మంగపేట,ఫిబ్రవరి 07,అక్షర సవాల్:** మండలంలో మద్యం షాపు యజమానులు సిండికేట్లు గా మారి మద్యం దందాకు తెరలేపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది సంవత్సరాలుగా మంగపేట మండలానికి మద్యం దుకాణాల టెండర్లకు ఆనిమతిని ఇవ్వకపోవడంతో మద్యం షాపు యజమానులకు ఇటువంటి ఆలోచన రావడం సహజమే అదే అదునుగా భావించి పక్క మండలం ఏటూరునాగారం గ్రామంలో మద్యం దుకాణాల నిర్వహకులు యదేచ్చగా మద్యం సీసాలు నేరుగా బెల్ట్ షాపులకు డోర్ డెలివరీ సర్వీసులు నిర్వహిస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి.అధిక లాభాలు గడించేందుకు బెల్టుషాపుల నిర్వాహకులతో ఒప్పందం చేసుకుని అడ్డదారులు తొక్కుతూ దండిగా లాభాలు గడిస్తున్నారు. మండల కేంద్రంలోని 25 గ్రామ పంచాయతీలలో సుమారు వేళల్లో బెల్టుషాపులు కొనసాగిస్తున్నారు గ్రామాల్లో కిరాణం షాపుల మాటున మద్యం అమ్మకాలు అధిక ధరలతో బెల్ట్ దందాలు జోరుగా కొనసాగిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం "మామూలు" గా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తారని గ్రామాల్లో గుసగుసలు వినవస్తున్నాయి.



## సంపాదకీయం

# నరవాణె రణం

భారత పార్లమెంటులో ఫిబ్రవరి 2న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల చర్చ జరిగింది. ఇందులో విపక్ష నేత రాహుల్ గాంధీ అసలు అంశంపై మాట్లాడకుండా మాజీ ఆర్మీ చీఫ్ నరవాణె ఆత్మకథలోని అంశాలు ప్రస్తావించారు. 2020 గల్వాన్ ఘటన సమయంలో చైనా దూసుకువచ్చినప్పుడు ప్రభుత్వం ధైర్యం చేయలేదని, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భయపడ్డారని పేర్కొన్నారు. అయితే ఈ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు.రక్షణ శాఖలో పనిచేసిన అధికారులు రాసే పుస్తకాలు ప్రచురణకు ముందు రక్షణ మంత్రిత్వ శాఖ అనుమతి తప్పనిసరి. ఈ పుస్తకానికి అనుమతి ఇవ్వలేదు. కొన్ని అంశాలు మాత్రమే పత్రికల్లో ప్రచురితమయ్యాయి. పార్లమెంటు నియమాల ప్రకారం నిరాధార అంశాలు, పుస్తకాలు, పత్రికా కథనాలు ఆధారంగా మాట్లాడకూడదు. నరవాణె వాస్తవానికి ప్రభుత్వం సరైన చర్యలే తీసుకుందని పేర్కొన్నారు.ఆసియాలో భారత్?చైనా సంబంధాలు మెరుగుపడితే అమెరికాకు ఇబ్బంది. రాహుల్ ప్రసంగం దీన్ని ఆపే ప్రయత్నంగా కనిపిస్తోంది. అమెరికా సందర్శనల్లో చైనా విషయాలు ప్రస్తావించడం, వాణిజ్య ఒప్పందాల హడావుడి ఈ భావనకు బలం చేకూరుస్తున్నాయి. పార్లమెంటు వేదికను ఉపయోగించి దౌత్య సంబంధాలను దెబ్బతీయాలనే ఉద్దేశం ఉందా అన్న చర్చ ఊపందుకుంది. చైనాతో సరిహద్దు సమస్య విషయంలో మోదీ సర్కారు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించిందని భారత మాజీ సైన్యాధిపతి ఎంఎం నరవణెతెలిపారు. నిర్ణయాలన్నీ కేంద్రీకృతంగా ఉండేవని చెప్పారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోనూ యుద్ధం వైపు మొగ్గు చూపలేదని వెల్లడించారు. సరిహద్దుల్లో తలెత్తిన ఉద్రిక్తతలను రాజకీయ ఆదేశాలు లేకుండా సైన్యమే సొంత నిర్ణయాలతో పరిష్కరించుకోవాలన్నట్లుగా ప్రభుత్వ విధానం ఉండేదన్నారు. సైన్యం కూడా చైనా దురాక్రమణలను సమర్థంగా నిలువరించిందని, అయితే, చాలా వివాదాలు పరిష్కారం కాకుండానే మిగిలిపోయాయని చెప్పారు. చైనాతో సరిహద్దు పరిణామాల మీద దేశ ప్రజలకు పూర్తి అవగాహన కలిగించకుండా ప్రభుత్వం పరిమితులు విధించిందని అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చినపుడు రాజకీయ నాయకత్వం సైనికపరంగా కానీ, దౌత్యపరంగా కానీ మార్గదర్శనం చేయలేదని చెప్పారు. 2020 ఆగస్టు 31న చైనా ట్యాంకులు భారత భూభాగంలోకి ప్రవేశించినపుడు కూడా ఏది మంచిదైతే అదే చేయండంటూ నిర్ణయాన్ని తమకే వదిలేశారన్నారు. మొత్తం మీద చైనాను నిలువరించామే కానీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేదని చెప్పారు. నిర్ణయాలు తీసుకొని అమలు చేయాల్సిన బాధ్యతతో పాటు జవాబుదారీతనాన్ని కూడా సైన్యం మీదే పెట్టారని తెలిపారు. అయితే, "మోదీ క్రమశిక్షణ కలిగిన వ్యక్తి. ఫోర్సె?సను చాలా గౌరవంగా చూసేవారు. ఏం చెప్పినా శ్రద్ధగా వినేవారు" అని నరవణే పేర్కొన్నారు. 2019 డిసెంబరు 31 నుంచి 2022 ఏప్రిల్ 30 వరకు భారత సైన్యాధిపతిగా పనిచేసిన నరవణే జనరల్‌గా తన ప్రయాణాన్ని "ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ" పేరుతో పుస్తకం రాశారు. ఆ పుస్తకాన్ని ప్రచురించేందుకు భారత ప్రభుత్వం అనుమతించలేదు. ఈ నేపథ్యంలో ఆయన పుస్తకంలోని అంశాలను ప్రస్తావిస్తూ కారవాన్ మ్యాగజీన్ 40 పేజీల సుదీర్ఘ వ్యాసాన్ని ప్రచురించింది. చైనా విధానాన్ని రాజకీయ నాయకత్వం కేంద్రీకృతం చేసింది. ప్రధాని కార్యాలయం, భద్రతా సలహాదారు కార్యాలయం చేతుల్లో ఉంటుంది. సైన్యం పదేపదే స్పష్టత కోరాల్సిన పరిస్థితి. నిజానికి ఒకడుగు ముందుకు వేస్తే యుద్ధం అనే పరిస్థితి ఉంటుంది. కానీ, ఏం చేయాలో చెప్పరు. 2020 ఆగస్టు 31 పరిస్థితే ఇందుకు ఉదాహరణ. తూర్పు లద్ధాఖ్‌లోని రెచిన్ లా వద్ద నాలుగు చైనా ట్యాంకులు భారత భూభాగంలోకి ప్రవేశించాయి. అప్పటికే అదే లద్ధాఖ్‌లోని గల్వాన్ లోయలో రెండున్నర నెలల ముందు చైనా చొరబాట్లను నియంత్రించే క్రమంలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతో?షబాబు సహా 20 మంది భారతీయ సైనికులు వీరమరణం పొందారు. అలాంటి పరిస్థితుల్లో రెచిన్‌లా వద్ద భారత ఫార్వార్డ్ పొజిషన్ల వద్దకు చైనా ట్యాంకులు వచ్చేశాయి. ఎదురుదాడి చేయాలా? నియంత్రణ పాటించాలా? 'వాట్ ఆర్ మై ఆర్డర్స్' అని రాజకీయ నాయకత్వాన్ని అడిగాం. ఏది సరైన నిర్ణయమని భావిస్తారో అదే చేయండి అంటూ ప్రధాని నుంచి కింది వారి ద్వారా ఆదేశాలు వచ్చాయి. ఎదురు దాడికి దిగితే యుద్ధంలోకి వెళ్లే అవకాశాలే ఎక్కువ. అది సైన్యం మాత్రమే తీసుకోవాల్సిన నిర్ణయం కాదు. దాంతో మళ్లీ అడిగాం. నిర్ణయం ప్రకటించేందుకు రాజకీయ నాయకత్వం సిద్ధం లేదని సందేశం వచ్చింది. యుద్ధాలను సంబంధించిన నిర్ణయాలను సైన్యానికి వదిలేయకూడదు. దౌత్యం, ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ పొత్తులను ప్రభావితం చేసే అంశాల్లో సైన్యాధిపతి నిర్ణయం తీసుకోలేడు. అయితే, నియంత్రణ పాటిస్తూ సైన్యాన్ని మోహరించాం. చివరకు చైనా సైన్యం సంప్రదింపులకు వచ్చింది.లద్ధాఖ్‌లో 2020లో చైనా పథకం ప్రకారం ఆక్రమణలకు పాల్పడింది. గల్వాన్‌లోనే కాదు. పలుచోట్ల ఆక్రమణలు జరిగాయి. కొన్ని భారత్ ఆలస్యంగా గ్రహించింది. ఒత్తిడిలో స్పందించాల్సిన పరిస్థితి. సరిహద్దు వెంట పలుచోట్ల ఇరు సైన్యాలు తలపడాల్సి వచ్చింది. గల్వాన్ ఒక్కటే కాదు. చర్చల ద్వారా కొన్నిచోట్ల వెనక్కి తగ్గారు కొన్నిచోట్ల బఫర్ జోన్లు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల పెట్రోలింగ్ మీద నియంత్రణలు పాటించాలని నిర్ణయించారు. అయినా కొన్ని చోట్ల పరిష్కారం కాలేదు. గల్వాన్ దాడి పథకం ప్రకారం జరిగింది. చైనా సైన్యం భారత సైనికులను బంధించి కొట్టింది. భారత్ తీవ్రంగా ప్రతిఘటించి చైనాకు తీవ్ర నష్టం చేయడంతో హఠాత్తుగా స్టేటస్ కో నాటకం ఆడింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు జీవితకాలంలో మరచిపోలేని పాఠం అందించాం. అయితే, గల్వాన్ మరణాలు ఒకేసారి జరగలేదు. గాయాలతో, మంచు ప్రభావంతో చనిపోయారు. మరికొంత మందిని బంధించి హింసించి వదిలేశారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రభుత్వం పార్లమెంటుకు కానీ, ప్రజలకు కానీ పూర్తి సమాచారం ఇవ్వలేదు. మన సైనికులు ఎలా చనిపోయారో, ఈ సంఘటన తర్వాత అక్కడ భూభాగం మోహరింపులో ఎలాంటి మార్పులు జరిగాయో సమాచారం అందించలేదు.చైనాతో చర్చల విధానంలో రాజకీయ స్థాయిలో లోపాలున్నాయి. మొదట్లో రాతపూర్వకమైన రికార్డులకు అనుమతించలేదు. కోర్ కమాండర్ స్థాయి చర్చల్లో మినిట్స్ లేవు. నిర్ణయాలను ఆమోదించడం లేదు. ప్రతీదీ రికార్డు రూపంలో ఉండాలన్న సైన్యం ప్రయత్నం అమలు చేయడం విదేశాంగ శాఖ వ్యతిరేకత వల్ల ఆలస్యమైంది. ప్రభుత్వ సౌలభ్యం కోసం వాస్తవాధీన ప్రాంతాల విషయంలో కూడా చెరో పాయింట్‌ను ప్రస్తావించేందుకు, మధ్యలో బఫర్ జోన్లు ఉంచేందుకు అంగీకరించారు. ఇది సైన్యానికి ఇబ్బందికరం. అగ్నిపథ్‌పైన కూడా త్రివిధ దళాల అధిపతులతో అర్థవంతమైన సంప్రదింపులు జరగలేదు.

## నువ్వా, నేనా అన్నట్టు ప్రచారం...



**వికారాబాద్, ఫిబ్రవరి 8:**రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు ఎదురీత తప్పడం లేదు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామన్న ధీమా ఉందో లేక అభ్యర్థుల్లో గెలుపుపై నమ్మకం సన్నగిల్లిందో తెలియదు కానీ మొయినాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది.ఎన్నికల నగారా మోగి, ప్రచారం హోరెత్తాల్సిన సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు కనీసం ఇంటి గడప దాటకపోవడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల జాడ కనిపించడం లేదు. ప్రత్యర్థి పార్టీలు ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతుంటే, కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రం కనీసం ఓటర్లను కలిసే ప్రయత్నం కూడా - మిగతా5లో

## సిట్ దారెటు... దొరకని సాక్ష్యాలు...



**హైదరాబాద్, ఫిబ్రవరి 8:**ప్రస్తుతం రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్‌పై జరుగుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ.. ఓ పొలిటికల్ డ్రామానేనా!? అంటే, అవుననే రాజకీయ విశ్లేషకు లు, సాంకేతిక రంగ, న్యాయ నిపుణుల నుంచి సమాధానం వస్తోంది. అంతిమంగా ఇదంతా ఒక పొలిటికల్ డ్రామా లాగా మిగిలిపోతుందని రాజకీయ విశ్లేషకులు కుండబ ద్దలు కొట్టినట్టుగా చెబుతుండటంతో.. సిట్ విచారణ కూడా పొలిటికల్ డ్రామాగా మారబోతుందా అఁ అనుమానాలు బలపడుతు న్నాయి. అనుమానమేలేదు, జరిగేది ఇంతే అని ఆయా రంగాల నిపుణులు, రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా.. ప్రత్యర్థులు, ప్రతిపక్షాలు, ప్రధాన నేతలు.. ఇలా అనేక మందికి సంబంధించిన ఫోన్లను ట్యా పింగ్ చేయడం ద్వారా ముందుగానే వారి ఆలోచనలను తెలుసుకుంటాయి. తద్వారా వారికి అడ్డుకట్ట వేసేందుకు వీలుగా వ్యూహా లు పన్ని.. ప్రతిపక్ష నేతలు, కీలక ప్రజాప్రతినిధులు, ప్రత్యర్థులకు చెక్ పెట్టడానికి 'నిఘా' వ్యవస్థలను వాడుకుంటున్నాయనే విమర్శ లు ఉన్నాయి.అయితే ఇది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానికే పరిమితం కాదు.. అనేక రాష్ట్రాల్లో, ఆఖరికి కేంద్రంలోనూ ఇలాగే నిఘా పెట్టే అవకాశాలు కూడా ఉంటాయని నిపుణులు చెబుతుండటం గమనార్హం. అం టే ఇక్కడా, అక్కడా అనే తేడా లేకుండా ప్ర భుత్వాలు ఇలాంటి వ్యవహారాలను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తుంటాయని స్పష్టమవుతున్నదిఇలాంటి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలను నడిపించడానికి అత్యంత అధునాతన సాంకేతికత, పరికరాలు కావాల్సి ఉంటుంది. తా జా సంఘటనలో 'పెగాసస్' సాంకేతికతను వాడినట్టుగా చెప్పుకుంటున్నారు. ఇలాంటి సాంకేతికత, పరికరాలు ఇజ్రాయెల్‌లో లభిస్తుంటాయి. అయితే, ఇలాంటి పరికరాలను ఏ ప్రభుత్వం కూడా అధికారికంగా తెప్పించుకోజాలదని నిపుణులు అంటున్నారు.ట్యాపింగ్‌కు ఉపయోగించే పరికరాలను ఇతర పేర్లతో తెప్పించుకుని, కస్టమ్స్ చెల్లించి మరీ ఉపయోగిస్తారని తెలుస్తుంది. అంటే.. ఎక్కడా కూడా ఈ పరికరాలకు సంబంధించిన అధికారిక రికార్డులు ఉండవనే మిగతా5లో



## తెలంగాణ లో మున్సిపల్ ఎన్నికల్లో 75% పైగా గెలుస్తాం

**షాద్ నగర్:**తెలంగాణలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో 75 శాతం పైగా గెలుస్తామని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. షాద్ నగర్ లో అయన ఎన్నికల ప్రచారం లో పాల్గోన్నారు.సంక్షేమ మే మా అభ్యర్థులను గెలిపిస్తుందని అన్నారు. అమ్మా.. బాగున్నారా.. మా పాలన ఎలా ఉంది.. పథకాలు అందుతున్నాయా.. మీ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అంటూ మంత్రి ఓటర్లను పలకరించారు. 14వ వార్డు అభ్యర్థి అందెమోహన్ తరపున ఇంటింటి ప్రచారానికి వచ్చిన ఆయన స్థానిక భవాని మాత ఆలయం వద్ద రచ్చబండ ఏర్పాటు చేసి మహిళలతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలువీధుల్లో తిరిగి కాంగ్రెస్ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. తమ అభ్యర్థి అందెమోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో 75% పైగా గెలుస్తుందని అన్నారు. ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. సీఎం పని తీరుతో ప్రజలు సంతృప్తి గా ఉన్నారన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటను పండించేందుకు ముందుకు రావాలి



### మంత్రి తుమ్మల

**సిద్దిపేట:**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రం మార్క్ పెట్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తో కలిసి నంగునూరు మండలం నర్మెట్ట లో గల ఆయిల్ఫెడ్ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో ఈ సందర్భంగా మంత్రి మాట్లడుతూ ఈనెల చివరిలో గాని వచ్చే నెల మొదటి వారంలో గాని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించామన్నారు. చిన్న చిన్న పనులు మరియు క్లీనింగ్ తప్ప దాదాపు పనులు పూర్తయ్యాయి. నాలుగు మెగావాట్ల కెపాసిటీ గల ఆయిల్ ఫామ్ పిప్పి తో కూడిన వ్యర్థాలతో విద్యుత్ జనరేషన్ చేసే ప్లాంట్ కూడా పూర్తవుతుంది. పనులు మొత్తం పూర్తిగా గానే ఫ్యాక్టరీ ప్రారంభించడానికి ముఖ్యమంత్రి సమయం కోరుతానని అన్నారు.ఫ్యాక్టరీ లోనే మూడు రోజులపాటు రైతు మేళ నిర్వహించి ఆయిల్ ఫామ్ పంటలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేసి వ్యవసాయ యాంత్రికరణ, అదునాతన వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శన మరియు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాము. 120 మెట్రిక్ టన్నుల వరకు గెలలను ప్రాసెస్ చేసే అవకాశం - మిగతా5లో

# మున్సిపల్ ఎన్నికల్లో ట్రయాంగిల్ ఫైట్

**కరీంనగర్, ఫిబ్రవరి 8:**తెలంగాణ వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో రాజకీయం పూర్తిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గా మారిపోయింది. పార్లమెంట్ ఎన్నికల నాటి నుంచి కొనసాగుతున్న జోరును మున్సిపల్ కేంద్రాల్లోనూ ప్రదర్శించి, పట్టణ ఓటర్లపై పట్టు సాధించాలని బీజేపీ వ్యూహరచన చేస్తోంది. మరోవైపు, అధికార యంత్రాంగం అండతో పాటు గ్యారెంటీల అమలును ప్రచార అస్త్రంగా చేసుకుని కాంగ్రెస్ ఇక్కడ జైత్రయాత్ర కొనసాగించాలని చూస్తోంది. దక్షిణ తెలంగాణలో మాత్రం త్రిముఖ పోటీ కనిపిస్తోంది. దక్షిణ తెలంగాణ ప్రాంతాలైన ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో రాజకీయ వాతావరణం భిన్నంగా ఉంది. ఇక్కడ కాంగ్రెస్‌కు బలమైన క్యాడర్ ఉండగా, బీఆర్ఎస్ తన పట్టును కాపాడుకోవడానికి గట్టిగా పోరాడుతోంది. ఈ ప్రాంతంలో నల్గొండ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్ వంటి 3 కార్పొరేషన్లతో పాటు పెద్ద సంఖ్యలో మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక్కడ బీజేపీ కూడా తన ప్రాబల్యాన్ని పెంచుకోవాలని చూస్తుండటంతో పోరు



త్రిముఖంగా మారింది. ప్రస్తుత న్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్షేత్రస్థాయిలోకి వెళ్తోంది. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులే తమకు అండగా నిలుస్తారని భావిస్తున్న హస్తం పార్టీ, దాదాపు అన్ని వార్డుల్లోనూ - మిగతా5లో

# లెక్కలేసుకుంటున్న జనాలు

### సర్కారీపై బేరీజులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8:**తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ఓ రేంజ్ లో జరుగుతున్నాయి. ప్రచార వేడి ఊపందుకుంది. ఈ సమయంలో గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనను, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనను ఓటర్లు బేరీజు వేసుకుంటున్నారు. ముఖ్యంగా పట్టణాల అభివృద్ధిపై రెండు ప్రభుత్వాల ప్రాధాన్యతలు, అమలు చేసిన కార్యక్రమాల్లో స్పష్టమైన తేడాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టణ ప్రగతి పేరుతో ఒక క్రమబద్ధమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో ప్రధానంగా మున్సిపాలిటీల్లో పారిశుధ్యం, పచ్చదనం కోసం హరితహారం, మౌలిక సదుపాయాల మెరుగుదలే లక్ష్యంగా పనిచేశారు. ప్రతి మున్సిపాలిటీకి ట్రాక్టర్లు, వైకుంఠధామాలు, వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్లు నిర్మించడం ద్వారా పట్టణాల్లో కనీస సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యతనిచ్చారు. నిరంతర నిధుల విడుదల ద్వారా మున్సిపల్ కార్మికుల వేతనాలు, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాల్లో ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణ అభివృద్ధిని భిన్న కోణంలో చూస్తోంది. ముఖ్యంగా చెరువుల ఆక్రమణలను తొలగించడం, అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపడం రేవంత్ ప్రభుత్వ మార్క్ నిర్ణయంగా మారింది. అలాగే, వేల కోట్ల రూపాయలతో చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల రూపురేఖలు మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వసతులపై దృష్టి పెడితే, కాంగ్రెస్ దీర్ఘకాలిక ప్రణాళికలు, పర్యావరణ పరిరక్షణపై మొగ్గు చూపుతోంది. అయితే కాంగ్రెస్ చేపట్టినవి ప్రధానంగా హైదరాబాద్‌కు సంబంధించినవే. ఇతర మున్సిపాలిటీలకు ప్రత్యేకమైన ప్రణాళికలేమీ అమలు చేయలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో భారీగానే కేటాయింపులు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో నిధుల విడుదలపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. గత ప్రభుత్వం వదిలివెళ్లిన పెండింగ్ బిల్లుల భారం మున్సిపాలిటీలపై



ఉండటంతో కొత్త పనులు ప్రారంభించడంలో జాప్యం జరుగుతోంది. ఇందిరమ్మ కమిటీల ద్వారా వార్డుల వారీగా అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని, ప్రజా పాలన ద్వారా ఫిర్యాదులను పరిష్కరించాలని రేవంత్ ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని అమలు చేస్తోంది. బీఆర్ఎస్ హయాంలో అధికారులు, ఎమ్మెల్యేల పర్యవేక్షణలో పట్టణ ప్రగతి జరిగితే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లింది. ఉచిత బస్సు ప్రయాణం , ఉచిత విద్యుత్ వంటి గ్యారెంటీలు పట్టణ మధ్యతరగతి ప్రజలపై సానుకూల ప్రభావం చూపాయని ప్రభుత్వం భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి నిత్యం ఎదుర్కొనే సమస్యలనే ప్రాతిపదికగా తీసుకుంటారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన పార్కులు, మార్కెట్లను కాంగ్రెస్ ఎలా నిర్వహిస్తోంది.. రేవంత్ రెడ్డి తెచ్చిన కొత్త సంస్కరణలు తమ జీవితాలను ఎలా మారుస్తాయి అనే అంశాలను ప్రజలు పోల్చి చూస్తున్నారు. గత పదేళ్ల అభివృద్ధి వర్సెస్ ప్రస్తుత రెండేళ్ల "మార్పు" మధ్య ఈ ఎన్నికల పోరు సాగనుంది. ప్రజల ఓటింగ్ ప్రాధాన్యతలు ఎలా ఉన్నా.. ఈ అంశంలో మాత్రం ప్రజల మధ్యచర్చలు జరుగుతున్నాయి.

# ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్రిప్రమాదంపై కేటీఆర్ అనుమానాలు

**నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం**

**ఓటుకు నోటు కేసు వాయిస్ రికార్డింగులను నాశనం చేసే ప్రయత్నంగా కనిపిస్తోందన్న కేటీఆర్**

**షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్న అధికారులు**

హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగులను, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆధారాలు లేకపోవడాన్ని కప్పిపుచ్చేందుకు చేసిన ప్రయత్నంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇదే అంశంపై



బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ స్పందిస్తూ... ల్యాబ్ మొత్తం కాలిపోతోందని, ఏయే ఆధారాలు నాశనం చేశావు అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. ప్రమాదం వివరాల్లోకి వెళితే... ల్యాబ్ లోని తొలి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్ లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే భవనంలోని ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించాయి. అగ్నిప్రమాదం కారణంగా ల్యాబ్ లోని కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఐదు ఫైరింజన్లతో అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం చోటుచేసుకుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు దెబ్బతిన్నాయా? అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుంది

### మంత్రి కోమటిరెడ్డి



**నల్గొండ:**నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 11వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి దండంపల్లి నాగజ్యోతి పరశురాం కి మద్దతుగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుండ్లపల్లి ఎక్స్ రోడ్ -- మామిళ్ళగూడెం, కతాల్ గూడెం ప్రాంతాల్లో నిర్వహించిన రోడ్ షోలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, నల్గొండ అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల, సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

# ఈ నెల 13 నుంచి జ్యువెల్స్ షో...

**హైదరాబాద్:**ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జ్యువెల్స్ షో 2026 ఈనెల 13వ తేదీ నుంచి హైటెక్ సిటీలోని ది వెస్టిన్ హోటల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. దీనికి సంబంధిం చినసన్నాహక కార్యక్రమం బంజారాహిల్స్ లో జరిగింది. సినీ నటి హిమజతో పాటు, పలువురు మోడల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం ఈ ఆసియా జ్యువెల్స్ ఎక్స్పోలో ప్రదర్శించనున్న ఆభరణాలను మోడల్స్ ధరించి ఆకట్టుకున్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఎగ్జిబి షన్లో దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన డిజైనర్లు రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# నగరంలో 'ఇస్కాన్ 2026' సదస్సు ప్రారంభం

ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ పెయిన్(ఇస్ కాన్ 2026) 40వ వార్షిక సదస్సును సోమాజిగూడలోని ది పార్కు హోటల్లో ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జాతీయ తాజా మాజీ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి ప్రారంభించారు. తొలుత మీడియా సమావేశంలో సొసైటీ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కృష్ణ పొద్దార్, అనురాగ్ అగర్వాల్, తదితరులు కలిసి సదస్సు వివరాలు వెల్లడించారు. మూడు రోజుల సదస్సులో యువ వైద్యులకు శిక్షణ, సైంటిఫిక్ ప్రోగ్రామ్ ఉంటాయి. నొప్పి నివారణలో ఆధునిక విధానాలపై నిపుణులు ప్రసంగిస్తారు.

# కాంగ్రెస్ లో వర్గపోరు

### రెబెల్స్ వ్యవహారం పై టీపీసీసీ సీరియస్



**హైదరాబాద్:**జగిత్యాల కాంగ్రెస్ లో వర్గవిభేదాలపై పార్టీ స్పందించింది. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ పెద్దలు చర్యలకు సిద్ధమయ్యారని సమాచారం. జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ మనుషులకి బీ ఫారం ఇచ్చి, తన అనుచరులకు బీ ఫారం ఇవ్వకుండా మోసం చేశారని, జీవన్ రెడ్డి తన అనుచరులను స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దింపారు. కాంగ్రెస్ పార్టీ బీ ఫారంపై పోటీ చేస్తున్న అభ్యర్థులను, జీవన్ రెడ్డి లాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఓడించడం క్రమశిక్షణారాహిత్యంగా అధిష్ఠానం భావిస్తోంది. వర్గపోరు వల్ల ఒకరి అనుచరులను ఇంకొకరు ఓడించడం పార్టీకి నష్టం కలిగిస్తుందని అధిష్ఠానం భావిస్తోంది. మరోవైపు గద్వాల, మహబూబాబాద్ లాంటి ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు బయటపడడంతో, రెబల్ అభ్యర్థుల బలం ముందు కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోతారని పార్టీ సీనియర్ నాయకుల భావన. దీంతో జగిత్యాలతో పాటు వర్గపోరు ఉన్న అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇన్చార్జి మంత్రులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు.

# బెల్లంపల్లి ఫుడ్ పాయిజన్ ఘటనపై.. ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సీరియస్



**బెల్లంపల్లి:**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మండిపడ్డారు. విషయం తెలుసుకొని శనివారం హుటాహుటిన బెల్లంపల్లి ప్రభుత్వ అస్పత్రికి వెళ్లి విద్యార్థినులను పరామర్శించారు.

బాధిత విద్యార్థినులతో మాట్లాడి ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆరా తీసారు. విద్యార్థినుల క్షేమ సమాచారం తెలుసుకొని.. వారికి మెరుగైన వైద్యం అందించాలని అస్పత్రి సూపరింటెండెంట్, డాక్టర్స్ అస్పత్రి సిబ్బందిని ఆదేశించారు. ప్రతిసారి గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఎందుకు జరుగుతోంది. అధికారుల పర్యవేక్షణ ఎందుకు కొర్వడుతోంది? పై విషయాలపై పూర్తి స్థాయి విచారణ చేసి సమగ్ర రిపోటర్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఘటనకు బాధ్యులు ఎవరో నిగ్గు తెల్చాలి, మళ్ళీ ఇలాంటివి జరగకుండా చూడాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ ఎందుకు జరిగింది, విద్యార్థిలు ఇలాంటి ఫుడ్ తీసుకోవడం వాళ్ళ అశ్వస్థ కు గురయ్యారు... ఇలాంటివి జరగకుండా ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రిపోర్ట్ హెల్త్ డైరెక్టర్ కు పంపాలని ఆదేశించారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగడం బాధాకరం. ఇది పూర్తిగా గురుకులాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం . పిల్లల ప్రాణాలంటే మీకు లెక్కలేదా..? ఎన్ని సార్లు రిపీట్ అవుతాయని అన్నారు. గురుకులాలపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే తరుచూ ఇలాంటి ఘటనలు . ఈ ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

# కూకట్ పల్లిలో ఉద్రిక్తత...

**హైదరాబాద్:**అఖిల భారత స్థాయి బ్రేక్ డౌన్ పిలుపులో భాగంగా శనివారం కూకట్పల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓలా, ఉబెర్, రాపిడో సంస్థలకు చెందిన డ్రైవర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసన వ్యక్తం చేశారు.కూకట్పల్లిలోని నెక్సస్ మాల్ సర్కిల్ వద్ద డ్రైవర్లు బైఠాయించి ఆందోళన చేపట్టారు. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం చార్జీలను పెంచడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.డ్రైవర్ల కష్టార్జితంతో ఓలా, ఉబెర్, రాపిడో వంటి కార్పొరేట్ సంస్థలు కోట్లు గడిస్తున్నాయని, కానీ క్షేత్రస్థాయిలో కష్టపడే డ్రైవర్లకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు వాపోయారు.సమ్మెకు విరుద్ధంగా రోడ్లపై వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను నిరసనకారులు నిలిపివేశారు. తమ గోడును ప్రభుత్వానికి వినిపించేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అఖిల భారత స్థాయి బ్రేక్ డౌన్ పిలుపులో భాగంగా శనివారం కూకట్పల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓలా, ఉబెర్, రాపిడో సంస్థలకు చెందిన డ్రైవర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసన వ్యక్తం చేశారు.కూకట్పల్లిలోని నెక్సస్ మాల్ సర్కిల్ వద్ద డ్రైవర్లు బైఠాయించి ఆందోళన చేపట్టారు. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం చార్జీలను పెంచడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.డ్రైవర్ల కష్టార్జితంతో ఓలా, ఉబెర్, రాపిడో వంటి కార్పొరేట్ సంస్థలు కోట్లు గడిస్తున్నాయని, కానీ క్షేత్రస్థాయిలో కష్టపడే డ్రైవర్లకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు వాపోయారు.సమ్మెకు విరుద్ధంగా రోడ్లపై వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను నిరసనకారులు నిలిపివేశారు. తమ గోడును ప్రభుత్వానికి వినిపించేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# జంట నగరాలుగా ఆ రెండు సిటీస్



**వరంగల్, ఫిబ్రవరి 8:**మున్సిపల్ ఎన్నికలు ఈనెల 11న జరగనున్నాయి. దీంతో రాష్ట్రంలో మెజారిటీ మున్సిపాలిటీలను తన ఖాతాలో వేసుకోవాలని అధికార కాంగ్రెస్ భావిస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రచారరంగంలోకి దిగారు. ఫిబ్రవరి 4న మిర్యాల గూడలో ప్రచారం నిర్వహించారు. ఇక ఫిబ్రవరి 5న కరీంనగర్ జిల్లాలో ప్రచారం నిర్వహించారు. చొప్పదండిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం కీలక ప్రకటన చేశారు. భవిష్యత్ ప్రణాళికలో కరీంనగర్, వరంగల్ జంటనగరాలుగా మారాలని ఆకాంక్షించారు. ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణం, మామునూరు విమానాశ్రయం ఆధునీకరణలతోపాటు, రెండు ప్రాంతాల మధ్య పెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నట్లు తెలిపారు. ఇది మౌలిక సదుపాయాల కల్పనతోపాటు స్థిరమైన అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని తెలిపారు.వరంగల్, కరీనగర్ మధ్యలో భారీ డంపింగ్ యార్డు నిర్మించి, అక్కడ నగర వ్యర్థాలను విద్యుత్‌గా మార్చే ప్రణాళిక దేశవ్యాప్తంగా మార్గదర్శకంగా మారుతుందని సీఎం తెలిపారు. ఇలాంటి వేస్ట్--టు--ఎనర్జీ ప్రాజెక్టులు నీటి సమస్యలను తగ్గించి, విద్యుత్‌ను పెంచుతాయి. మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధితోపాటు, ఈ చొరవ గ్రీన్ ఎనర్జీ మోడల్‌గా పనిచేస్తూ, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ఫలితంగా, స్థానిక సమాజాలకు శుభ్రత, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.విమానాశ్రయం, రింగ్ రోడ్‌తో కలిసి ఈ జంట నగరాలు ఆకర్షణీయ పెట్టుబడి కేంద్రాలుగా మారతాయి. వ్యాపారం, పర్యాటకం, ఉత్పాదక రంగాలు ఊపందుకుని, ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉంది. అయితే, భూమి సేకరణ, ఆర్థిక భారం వంటి సవాళ్లను అధిగమించాలి. విజయం కోసం ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యాలు అవసరం. దీర్ఘకాలంలో, తెలంగాణ పట్టణాలలో అభివృద్ధి అసమానతలు తగ్గుతాయి.ప్రభుత్వ బడ్జెట్, కేంద్ర సహాయం, స్థానిక సహకారం ఈ ప్రాజెక్టుల వేగాన్ని నిర్ణయిస్తాయి. ఇప్పటికే విజయవంతమైన హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ ఆధారంగా, ఇక్కడ కూడా సామర్థ్యవంతమైన ప్రణాళికలు ఫలిస్తాయి. మొత్తంగా, ఈ చొరవ తెలంగాణను ఆధునిక రాష్ట్రంగా రూపొందిస్తూ, గ్రామీణ--పట్టణ సమతుల్యతను సాధిస్తుంది.

# మేడారం మహాజాతర ముగింపుతో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు

**సుమారు 3 వేల టన్నుల చెత్త పోగైనట్లు అధికారుల అంచనా**

**శుభ్రం చేసేందుకు రంగంలోకి దిగిన 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు**

**జంతు వ్యర్థాలు చూసి వాంతులొస్తున్నాయని కార్మికుల ఆవేదన**

**వ్యర్థాల్లో 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాలు ఉండటంపై ఆందోళన**



ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర వైభవంగా ముగిసింది. అయితే, కోట్లాదిగా తరలివచ్చిన భక్తులు వెనుదిరిగిన అనంతరం మేడారం పరిసరాలు టన్నుల కొద్దీ చెత్తతో నిండిపోయాయి. ఈ వ్యర్థాలను తొలగించడం ఇప్పుడు అధికార యంత్రాంగానికి, పారిశుద్ధ్య సిబ్బందికి పెను సవాల్‌గా మారింది. మేడారంతో పాటు కన్నెపల్లి, నార్లాపూర్, కొంగల గట్టు వంటి ప్రాంతాల్లో దాదాపు 3 వేల టన్నుల చెత్త పేరుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా జంతు, కోళ్ల వ్యర్థాలు కుళ్లిపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నేపథ్యంలో సుమారు 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు యుద్ధప్రాతిపదికన శుభ్రతా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. అయితే, ఈ పనుల్లో పాల్గొంటున్న కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రోడ్లు, ప్లాస్టిక్ క్లీనింగ్ అని చెప్పి ఇక్కడికి తీసుకొచ్చారు. కానీ ఇక్కడ జంతువుల తోళ్లు, తలకాయలు, కోళ్ల వ్యర్థాలు గుట్టలుగా పడి ఉన్నాయి. వాటిని చూస్తుంటేనే వాంతులు వస్తున్నాయి. ఇంత గలీజు పని మేమెప్పుడూ చేయలేదు" అని కొందరు కార్మికులు వాపోయారు. అమ్మవార్ల దయతోనే ఈ పని చేస్తున్నాం అని వారు కన్నీటిపర్యంతమయ్యారు.జాతరలో పోగైన వ్యర్థాల్లో దాదాపు 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాల వంటివి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సుమారు 100 టన్నుల ఖాళీ బాటిళ్లలో చాలా వరకు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. మిగిలిన 52 శాతం బియ్యం, బెల్లం వంటివి భూమిలో కలిసిపోయేవిగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ వ్యర్థాలను వేరు చేసి, మేడారం ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# జగిత్యాల కాంగ్రెస్ లో ముసలం

**కరీంనగర్ ఫిబ్రవరి 8:**జగిత్యాల కాంగ్రెస్‌లో ముదిరిన ముసలం ఇప్పుడు తెలంగామ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆవేదన, ప్రస్తుత రాజకీయ సమీకరణాలు కాంగ్రెస్ అధిష్టానానికి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి.తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి జగిత్యాల ఒకప్పుడు కంచుకోట. ఆ కోటను కాపాడుతూ వస్తున్న సీనియర్ నేత టి. జీవన్ రెడ్డి ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ టికెట్ల కేటాయింపులో జరిగిన పరిణామాలు, బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ప్రాధాన్యత పెరగడం జీవన్ రెడ్డిని కన్నీటి పర్యంతం చేశాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సంజయ్ కుమార్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే, సాంకేతిక కారణాల దృష్ట్యా తాను పార్టీ మారలేదని, కేవలం అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని ఆయన పేర్కొంటున్నారు. ఇటీవల స్పీకర్ కూడా ఆయనపై అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడంతో సంజయ్ కుమార్ తన పట్టును మరింత పెంచుకున్నారు.మరోవైపు, కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన తమను కాదని, నిన్నగాక మొన్న వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై జీవన్ రెడ్డి వర్గం భగ్గుమంటోంది. మున్సిపల్ టికెట్ల పంపిణీలో సంజయ్ వర్గానికి 30 సీట్లు, జీవన్ రెడ్డి వర్గానికి కేవలం 20 సీట్లు కేటాయించడమే ఈ మంటలకు ఆజ్యం పోసింది.జీవన్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు పార్టీలో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు "పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టండి" అని పిలుపునిచ్చారని గుర్తు చేస్తూ, ఇప్పుడు తాను మాత్రం "రాళ్లతో కాదు.. ఓటు అనే ఆయుధంతో కొడదాం" అని అనడం విశేషం. ఇది ప్రత్యక్షంగా పార్టీ అధిష్టానంపై ఆయన చేస్తున్న తిరుగుబాటుగా విశ్లేషకులు భావిస్తున్నారు.పార్టీ కోసం దశాబ్దాలుగా శ్రమించిన తన అనుచరులకు అన్యాయం జరిగిందని జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. "జీవితం ముగిసే సమయంలో నాకు ఇంత దుఃఖం తెప్పించారు. నా గొంతు కోయాలంటే ముందు నా కార్యకర్తలను దాటి రావాలి" అని ఆయన చేసిన వ్యాఖ్యలు జగిత్యాల కాంగ్రెస్ శ్రేణుల్లో కల్లోలం రేపుతున్నాయి. తన వర్గానికి చెందిన అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలోకి దిగడం, వారికి జీవన్ రెడ్డి మద్దతు తెలపడం పార్టీ అధికారిక అభ్యర్థుల గెలుపుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, జగిత్యాల సంక్షోభం పెద్ద తలనొప్పిగా మారింది. ఒకవైపు సీనియర్ నేత



గౌరవం, మరోవైపు అధికార బలాన్ని పెంచుకునే క్రమంలో చేర్చుకున్న ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కుదరకపోవడం పార్టీని ఇబ్బందుల్లో నెట్టేస్తోంది.జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కేవలం స్థానిక నాయకత్వాన్నే కాదు, రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని, పార్టీ ఫిరాయింపుల వల్ల కలిగే నష్టాలను కూడా తేటతెల్లం చేయనున్నాయి. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతను బుజ్జగించకపోతే, అది రాబోయే రోజుల్లో ఇతర జిల్లాల్లోనూ అసమ్మతి రాగాలకు దారితీసే ప్రమాదం ఉంది.

# ఛలో రఘునాథపాలెం..

**లైవ్ అధ్యక్షులు డా..రాజ్ కుమార్**

**ఖమ్మం, ఫిబ్రవరి 7 అక్షర సవాల్ :** సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరీస్తూ రాష్ట్రంలో మొట్టమొదటి ప్రారంభ మహా భోగ్ భండారో కార్యక్రమం రఘునాథ పాలెం లో నిర్వహిస్తున్నట్లు లంబాడీల ఐక్య వేదిక లైవ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ పిలుపు నిచ్చారు ప్రతీ సంవత్సరం లాగే జాతి పవిత్రతను చాటి చెప్పటానికి ఫిబ్రవరి 15 కి ఒక వారం ముందు నుండి శ్రీ సేవాలాల్ మహారాజ్ స్మరణ చేస్తూ ఒక వారం రోజుల పాటు ముందు నుండి మాంసం , మందు, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉంటూ శరీర పవిత్రతను



కాపాడుతూ జాతిలో భక్తీ భావనను పెంపొందిస్తూ వివిధ జిల్లాల వేదికగా మొదలయ్యే ఈ గొప్ప మహా కార్యక్రమం ఈ సంవత్సరం ఖమ్మం జిల్లా నుండి మొదలవుతున్న కారణంగా జరగబోయే ఈ 287 వ జయంతి ప్రారంభ ఉత్సవాలను అందరూ కలిసి వచ్చి ఐక్యత చాటి జయప్రదము చేసి భగవంతుని ఆశీస్సులు పొందాలని డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ప్రజలందరికీ మనవి చేశారునేడు భవాని ఫుడ్ ప్రాంగణం.రఘునాథ పాలెం (మ).ఖమ్మం హైవే, రైతు వేదిక ప్రక్కన.ఈ మహా భోగ్ భండారో పవిత్రతను పాటించే జాతి సాధువులు, సంతులు, భావోజీలు, భగత్ ల చేతితో మొట్టమొదటి ప్రారంభం జరుగుతుందన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం..

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి.**

**వరంగల్, ఫిబ్రవరి 7 అక్షర సవాల్ :**సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు




తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వారం రోజుల ఆర్ట్ ఛాలెంజ్..

**డా..మంజుల**

**హన్మకొండ, ఫిబ్రవరి 7 అక్షర సవాల్ :** సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వినూత్నమైన పద్ధతిలో ఫిబ్రవరి 8 తేదీ నుండి 14 తేదీ వరకు రోజుకో కొత్త అంశం తో వారం రోజుల పాటు సాగంటీస్ ఆర్ట్ ఛాలెంజ్ ( ఆన్లైన్) కేవలం పిల్లల కోసం నిర్వహించబోతుంది... రెండు విభాగాలుగా (మొదటి విభాగం నర్సరీ నుండి 5 తరగతుల వరకు రెండవ విభాగం 6 నుండి 10 తరగతుల వరకు) ఇంతకు ముందెన్నడు లేని విధంగా పిల్లలకోసం ఆర్ట్ ఛాలెంజ్ నిర్వహించి ఫిబ్రవరి 22 ఆదివారం రోజున ఈ వారం పాటు పిల్లలు



వేసిన డ్రాయింగ్స్ అన్ని ఒక్క చోట చేర్చి చిన్నారుల చిత్రకళా సంత (ఆర్ట్ ఎగ్జిబిషన్) నిర్వహించబడుతుందని సంస్థ డైరెక్టర్ డా. మంజుల తెలిపారు.. పాల్గొన్న చిన్నారులందరికీ కండువాతో సన్మానిస్తూ ట్రోఫీ, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, అందించబడును.. ఆసక్తి ఉన్నవారు 8143643337 లో సంప్రదించగలరు..

# క్రీడాకారులు ఆటల పోటీల్లో ప్రతిభను ప్రదర్శించాలి

**- మండల విద్యాశాఖ అధికారి పాదేం మేనక**

**మంగపేట,పిబ్రవరి 07,అక్షర సవాల్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో సీఎం కప్ ఆటల పోటీలను నిర్వహిస్తోంది అందులో భాగంగానే రాజుపేట క్లస్టర్ పరిధిలో ఆన్లైన్లో నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకున్న క్రీడాకారులకు ఆదివారం మంగపేట ప్రభుత్వ పాఠశాలలో ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పాదేం మేనక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాదేం మేనక మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆటల పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఆటల పోటీల్లో తమ పోటి ప్రతిభను ప్రదర్శించాలని అన్నారు పోటీలో



పాల్గొనే అభ్యర్థులు తమ వెంట రిజిస్ట్రేషన్ ఫామ్ ను తప్పక తీసుకొని రావాలని కోరారు.

# భారీగా తగ్గిన ట్రేడ్ టారిఫ్...

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:**అమెరికా- భారత్ శుక్రవారం (ఫిబ్రవరి 6, 2026) మధ్యంతర వాణిజ్య ఒప్పంద ముసాయిదా విడుదల చేశాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సమగ్రమైన, శాశ్వత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం వైపు పురోగతిని తెలియచేస్తోంది. ఇటీవల కాలంలో నెలకొన్న ఉద్రిక్తతల మధ్య ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య ఆర్థిక బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడనుంది. భారత్–అమెరికా ఈ ఫ్రేమ్‌వర్క్‌ను త్వరగా అమలు చేస్తాయని, ఒక మధ్యంతర ఒప్పందం కోసం కలిసి పనిచేస్తాయని ఉమ్మడి ప్రకటనలో రెండు దేశాలు పేర్కొన్నాయి. రెండు దేశాలకు ఉపయోగపడే వాణిజ్య ఒప్పందాన్ని రూపొందించడం లక్ష్యంగా తెలిపాయి. ఇది భారత్–అమెరికా భాగస్వామ్యానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించాయి.రాయిటర్స్ నివేదిక ప్రకారం, ఈ ఫ్రేమ్‌వర్క్‌కు ముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత వస్తువులపై అదనంగా వేసిన 25 శాతం సుంకాన్ని తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసి ఈ నిర్ణయాన్ని అమలు చేశారు. భారత్ రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు ట్రంప్ ఈ సుంకం వేశారు. ఈ తొలగింపు భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అడ్డంకులు తొలగిస్తుందని, అమెరికా నుంచి చమురు సహా ఇతర ఉత్పత్తుల కొనుగోళ్లను పెంచుతుందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఇంధన భద్రతకు సంబంధించి భారత్ బ్యాలెన్స్‌డ్ వైఖరి తీసుకుంది.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం ఫలితంగా ఈ ఒప్పందం జరిగిందని కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. ఈ ఒప్పందం భారత ఎగుమతిదారులకు, ముఖ్యంగా మీవీజులు, రైతులు, మత్స్యకారులకు 30 ట్రిలియన్ డాలర్ల ఖూ మార్కెట్‌కు ద్వారాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. ఇది ఎగుమతులను పెంచుతుంది. మహిళలు, యువతకు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టిస్తుంది. ఈ ఫ్రేమ్‌వర్క్ కింద, అమెరికా భారతీయ ఉత్పత్తులపై సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తుంది అని గోయల్ అన్నారు. ఇది అమెరికా మార్కెట్‌లోని దుస్తులు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు ఉత్పత్తులు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ, హస్తకళలు, ఎంపిక చేసిన యంత్రాలు వంటి భారతీయ రంగాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుంది.ఈ తాత్కాలిక ఒప్పందం ప్రకారం, జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, ఆభరణాలు, విమాన భాగాలు సహా అనేక భారతీయ ఉత్పత్తులపై పూర్తిగా సుంకాలను తొలగించేందుకు అమెరికా అంగీకరించింది. ఇది భారత్ ఎగుమతిని బలోపేతం చేస్తుంది. మేక్ ఇన్ ఇండియా ఆలోచనకు బూస్ట్‌లా మారుతుంది. ఈ ఒప్పందం భారతీయ రైతుల ప్రయోజనాలకు, గ్రామీణ జీవనోపాధికి ఎలాంటి హాని కలిగించదని పియూష్ గోయల్ స్పష్టం చేశారు. మొక్కజొన్న, గోధుమ, బియ్యం, సోయాబీన్స్, కోడి మాంసం, పాలు, జున్ను, ఇథనాల్, పొగాకు, కొన్ని కూరగాయలు, మాంసం వంటి వ్యవసాయ, పాల ఉత్పత్తులు పూర్తిగా రక్షణ కల్పిస్తామన్నారు. భారత–అమెరికా తాత్కాలిక వాణిజ్య ఒప్పందం కోసం ఏర్పాటు చేసిన ఫ్రేమ్ వర్క్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రశంసించారు, ఈ చర్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. దీనిని "భారత్–అమెరికాకు శుభవార్త" అని అభివర్ణిస్తూ, భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిబద్ధతకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు."మన రెండు గొప్ప దేశాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను మేం అంగీకరించాము. మన దేశాల మధ్య బలమైన సంబంధాలకు అధ్యక్షుడు ట్రంప్ వ్యక్తిగత నిబద్ధతకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని ప్రధాని ప్రకటనకు స్పందిస్తూ శలో రాశారు."విక్షిత్ భారత్‌ను నిర్మించే దిశగా ముందుకు సాగుతున్నప్పుడు, భవిష్యత్తు ఆధారితమైన, మన ప్రజలను శక్తివంతం చేసే ఉమ్మడి శ్రేయస్సుకు దోహదపడే ప్రపంచ భాగస్వామ్యాలను నిర్మించడానికి కట్టుబడి ఉన్నాము" అని ఆయన అన్నారు.

# క్యాష్ పట్టు... ఎన్నికల్లో కాసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల అభ్యర్థులు వ్యూహాలు రచిస్తున్నారు. ఇక ఎన్నికల వేళ మద్యం, డబ్బు ఏరులై పారుతోంది. కొన్నిచోట్ల అయితే రాజకీయం అసలు రంగు బయటపడుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మొత్తం 20 వార్డులుంటాయి. ఈ మున్సిపాలిటీలో మూడు చోట్ల పోటీ రసవత్తరంగా సాగుతుంది. ఇక్కడ అభ్యర్థులు ఖర్చుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నారు.ఓ వార్డులో కండువా కప్పుకొని యువకులు ప్రచారం చేస్తే ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పును స్పాట్ పేమెంట్ ఇస్తున్నాడుఓ ప్రధాన పార్టీ అభ్యర్థి. ప్రత్యర్థి కూడా ఏమాత్రం వెనక్కి తగ్గటం లేదు. అంతే పెద్దమొత్తంలో నగదు ఇస్తానని ఆశచూపుతున్నాడు. దీంతో ఉదయం ఒక పార్టీలో ఉంటే.. సాయంత్రానికి మరోక పార్టీలో చేరిపోతున్నారు సదరు యువకులు. అటుఇటు పార్టీలు మారుతున్నారు. మరో రెండు వార్డుల్లోనూ పార్టీ కండువాలను కప్పుకొంటే రూ.10వేల వరకు ఇస్తున్నారు. భలే మంచి బేరం దొరికిందంటూ యువకులు సొమ్ము చేసుకుంటున్నారు.ఇక మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో శ్రీమంతులు పోటీలో నిలిచారు. స్థిరాస్తి, మైనింగ్, కాంట్రాక్టర్లు, మద్యం వ్యాపారాల్లో ఉన్నవారు పోటీకి సై అంటున్నారు. గతంలో ప్రజా జీవితంలో ఉన్నవారు, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న ఫ్యామిలీల నుంచే పోటీ చేసేవారు. ప్రస్తుతం రూటు మారింది. ఎన్నికలంటే ఖర్చుతో కూడిన వ్యవహారం. దీంతో బాగా డబ్బున్న వారు ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. దీంతో సమాజం పట్ల అవగాహన, సేవాభావం కలిగిన వారు డబ్బులేనిదే రాజకీయం చేయలేమని పోటీకి వెనకడుగు వేస్తున్నారు. ఈ డబ్బు రాజకీయాలు మన వల్ల కాదని ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నారు.రాష్ట్రంలో ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనుండగా.. ఫిబ్రవరి 13న కౌంటింగ్ జరగనుంది. ఫిబ్రవరి 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్‌పర్సన్లు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 2,996 వార్డులకు 12,944 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

# నాంపల్లిని కమ్మేసిన పొగ

**హైదరాబాద్, ఫిబ్రవరి7:**హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ లో ఈ రోజు ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. బిల్డింగ్ లోని మొదటి అంతస్తులో మంటలు ఎగిసిపడ్డాయి. మిగతా అంతస్తులకు మంటలు వ్యాపించాయి. బిల్డింగ్ ను పొగ కమ్మేయడంతో లోపల విధుల్లో నిమగ్నమైన సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణభయంతో బయటకు పరుగులు పెట్టారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఐదు ఫైరింజన్లతో వచ్చి మంటలు ఆర్పేశారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు ఎగిసిపడినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసి నార్త్‌జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పది రోజుల క్రితం నాంపల్లి బచాస్ ఫర్నీచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మట్నత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఫర్నీచర్ దుకాణంలోని సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. అయితే అప్పటికే సెల్లార్‌లో వాచ్‌మెన్ ఇద్దరు పిల్లలు, మరో మహిళ ఉండిపోయారు. వారు బయటకు వచ్చేందుకు దారి లేకపోవటంతో వారిని రక్షించేందుకు అక్కడే పని చేసే మరో ఇద్దరు యువకులు వెళ్లారు. ఆ ముగ్గుర్ని రక్షించే క్రమంలో దట్టమైన పొగ కమ్ముకొని వారికి దారి కనిపించలేదు. అక్కడ ఫర్నీచర్ తయారీకి వాడే ఫోమ్, ఇతర సామాగ్రి ఉండటంతో మంటల తీవ్రత పెరిగింది. దీంతో ఎటూ వెళ్లలేని పరిస్థితుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 18 గంటల రెస్క్యూ ఆపరేషన్ తర్వాత వారి మృతదేహాలను బయటకు తీసుకొచ్చారు.ఈ ఘటన తర్వాత హైడ్రా నగరంలో స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది సెల్లార్లు ఆక్రమస్తే బిల్డింగులు సీజ్ చేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు పలు దుకాణాలు సీజ్ చేసింది కూడా. అయితే కొందరు వ్యాపారులు లాభాపేక్ష కోసం సెల్లార్లను కూడా వదలకుండా కమర్షియల్ పర్పస్ కోసం వాడుకుంటున్నట్లు తెలిసింది. దీంతోనే అగ్ని ప్రమాదాలు చోటు చేసుకొని ప్రాణాలు కోల్పోతున్నారు.

# ఎప్‌స్టీన్ ఫైల్స్.. అంతులేని కథ

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం సెగలు ఇప్పుడు ఒక్కొక్క దేశాన్ని తాకుతున్నాయి.. అమెరికాలో సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసులోని రహస్య పత్రాలను 'ఎప్‌స్టీన్ ఫైల్స్' అంటున్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం ఈ పత్రాలను బహిర్గతం చేయడంతో ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఎప్‌స్టీన్ అమెరికన్ బిలియనీర్. మైనర్ బాలికలను లైంగిక అక్రమ రవాణా చేసినట్లు నిర్ధరణ అయింది. 2019లో ఎప్‌స్టీన్ జైలులో ఉండగానే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన కోర్టు పత్రాలు, సాక్ష్యాలు, విమాన ప్రయాణ వివరాలు, కాంటాక్ట్ లిస్టులను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తూ వస్తోంది.అమెరికా, బ్రిటన్ ఇలా ఎన్నో దేశాలను వణికిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లోని కుబేరుల్ని సైతం షేక్ చేస్తున్న అంశం ఎప్‌స్టీన్ ఫైల్స్. చాలా ఏళ్లుగా ఈ విషయంలో చర్చ జరుగుతూనే ఉన్న.. ఇటీవల వరుసగా ఇందులోని విషయాలు బయటకు వచ్చాయి. అప్పటివరకు వీటి గురించి బహిరంగంగా మాట్లాడని సెలబ్రిటీలు, సెలబ్రిటీలు భార్యలు కూడా ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఈ రొచ్చు బాలీవుడ్‌కి తాకింది. హిందీ సినిమాకు చెందిన ఇద్దరి పేర్లు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. వారే దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, దీపక్ చోప్రా. దీంతో ఇప్పుడు బాలీవుడ్‌లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఓ ఈవెంట్ కోసం అనురాగ్ కశ్యప్ 2017లో బీజింగ్ వెళ్లారంటూ పుకార్లు వచ్చాయి. వీటిపై అనురాగ్ కశ్యప్ స్పందించి ఖండించారు. "వక్తగా నాకు నెలకు చాలా ఆహ్వానాలు వస్తుంటాయి. అరుదుగా వాటిపై స్పందిస్తుంటా. అయితే నా జీవితంలో ఇప్పటివరకూ బీజింగ్ వెళ్లలేదు" అని క్లారిటీ ఇచ్చేశారు. ఇక దీపక్ చోప్రా మాట్లాడుతూ నేనెప్పుడూ నేరపూరిత కార్యకలాపాల్లో భాగం కాలేదు. ఎప్‌స్టీన్‌తో నా పరిచయం పరిమితమైనది. వివాదాస్పద లైంగిక నేరాల ఘటనతో నాకు సంబంధం లేదు అని చెప్పేశారు.అయితే ఈ పత్రాల్లో ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తుల పేర్లు ఉండటం కలకలం రేపుతోంది. అయితే, ఒక వ్యక్తి పేరు ఈ ఫైల్స్‌లో ఉన్నంత మాత్రాన అతను నేరం చేసినట్లు కాదు. కొందరు కేవలం ఆయనకు తెలిసిన వారు, లేదంటే ఆయన విమానంలో ప్రయాణించిన వారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఫైల్స్‌ను పూర్తిగా విడుదల చేసేందుకు ఉద్దేశించిన బిల్లుపై ఇటీవల సంతకం చేశారు. దీనివల్ల దాదాపు 30 లక్షల పేజీల డాక్యుమెంట్లు, 2 వేల వీడియోలు బయటకు వచ్చే అవకాశం ఉంది. అప్పుడు ఇంకా చర్చ జరుగుతుం ప్రభుత్వాన్ని తాకాయి. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్ స్పందించి.. బాధితులకు క్షమాపణలు చెప్పగా.. ఇప్పుడు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అందరికీ సారీ చెప్పారు. ముఖ్యంగా ఎప్‌స్టీన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఎదుర్కొంటున్న పీటర్ మాండెల్సన్‌ను గతంలో అమెరికాకు బ్రిటన్ రాయబారిగా నియమించినందుకుగాను ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. ఎప్‌స్టీన్ బాధితులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ క్షమాపణలు తెలిపారు.అమెరికాలో బ్రిటన్ రాయబారి వంటి అత్యంత కీలకమైన పదవిని పీటర్ మాండెల్సన్‌కు కట్టబెట్టడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. అయితే మాండెల్సన్ తనవద్ద అబద్ధాలు చెప్పి ఆ పదవిని దక్కించుకున్నారని ప్రధాని కీర్ స్టార్మర్ ఆరోపించారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకు అంతగా పరిచయం లేని వ్యక్తి అని, అతనితో ఎలాంటి లోతైన సంబంధాలు లేవని మాండెల్సన్ నమ్మించారని ప్రధాని వెల్లడించారు. ఆయన మాటలను నమ్మి చేసిన నియామకం ఇప్పుడు ప్రభుత్వానికి తలవంపులు తెచ్చిందని స్టార్మర్ అంగీకరించారు.పీటర్ మాండెల్సన్ 2024 డిసెంబరులో రాయబారిగా బాధ్యతలు చేపట్టారు. అయితే 2008లోనే ఎప్‌స్టీన్ లైంగిక నేరాల కేసులో దోషిగా తేలినప్పటికీ.. మాండెల్సన్ ఆయనతో స్నేహాన్ని కొనసాగించినట్లు కొన్ని ఈమెయిల్స్, మరికొన్ని పత్రాలు బయటకు వచ్చాయి. ఇలా వీరిద్దరి మధ్య ఉన్న సంబంధంలోని చీకటి కోణాలు వెలుగులోకి రావడంతో స్టార్మర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే గతేడాది సెప్టెంబరులో ప్రధాని కీర్ స్టార్మర్ పీటర్ మాండెల్సన్‌ను పదవి నుంచి తొలగించారు.అమెరికా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మరిన్ని పత్రాలు మాండెల్సన్ చుట్టూ ఉచ్చును మరింత బిగించాయి. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలో బ్రిటన్ ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని అత్యంత సున్నితమైన సమాచారాన్ని మాండెల్సన్ ఎప్‌స్టీన్‌తో పంచుకున్నట్లు ఈ పత్రాలు తెలుపుతున్నాయి. దేశ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఒక లైంగిక నేరగాడితో సమాచారాన్ని పంచుకోవడం బ్రిటన్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం స్నేహం మాత్రమే కాకుండా.. వీరి మధ్య ఆర్థిక లావాదేవీలు కూడా జరిగినట్లు ఆధారాలు లభ్యం అయ్యాయి.2003-2004 మధ్యకాలంలో పీటర్ మాండెల్సన్, ఆయన భాగస్వామి రీనాల్డో అవిలా ద సిల్వాకు సంబంధించిన బ్యాంకు ఖాతాలకు ఎప్‌స్టీన్ సుమారు 75 వేల డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 63 లక్షలకు పైగా) మేర చెల్లింపులు చేశాడని వెల్లడి అయింది. ఇంతటి నేర చరిత్ర ఉన్న వ్యక్తితో ఆర్థిక సంబంధాలు కలిగి ఉండి కూడా, రాయబారిగా కొనసాగడం బాధితులను మరింత ఆవేదనకు గురిచేసిందని ప్రధాని పేర్కొన్నారు.ఎప్‌స్టీన్ ఫైళ్లలో విడుదలైన నగ్న ఫోటోలు, వీడియోలు బ్లర్ చేయకుండా చాలా రోజులుగా ఆన్‌లైన్‌లో ఉన్నాయి. ఈ తప్పు గురించి అమెరికా అధికారులను ముందే హెచ్చరించినా, ఆ కంటెంట్ కొన్ని రోజుల పాటు ఆన్‌లైన్‌లోనే ఉండిపోయింది. దీంతో బాధితులకు భర్తీ చేయలేని నష్టం కలిగింది' అని న్యాయవాదులు అంటున్నారు.ఎప్‌స్టీన్ బాధితులైన అనేక మందిని గుర్తించగలిగే సమాచారం కలిగిన వేలాది పత్రాలలో భాగమని న్యాయవాదులు చెబుతున్న ఫైల్స్‌ను వెరిఫై పరిశీలించింది.ఎప్‌స్టీన్ ఫైళ్లలో భాగంగా దాదాపు 40 వేర్వేరు చిత్రాలు ప్రచురించారని న్యూయార్క్ టైమ్స్ శుక్రవారం రిపోర్ట్ చేసినటప్పుడు బాధితుల సంఘాలు మొదట ఈ విషయం గురించి మాట్లాడాయి.

# సిట్ దారెటు... దొరకని సాక్ష్యాలు...

- మొదటి పేజీ తరువాయి

నిఘా వర్గాల నిపుణులు చెబుతున్నారు. ఇంత చేస్తున్నా.. ఏ ప్రభుత్వం కూడా బహిరంగంగా తాము ఇలా నిఘా పెట్టామనే విష యాన్ని చెప్పుకోలేవుఇలా అత్యాధునిక సాంకేతికతో కూడిన పరికరాల ఉపయోగించి.. ఎవరికి సంబంధించిన సమాచారం కావాలనేది పైస్థాయిలో ఉండేవారు ఆదేశిస్తారు. కిందివారు దానిని పాటించి సమాచారాన్ని సేకరిస్తారు. ఇలా సేకరించిన సమాచారాన్ని కూడా అధికారిక పత్రాల్లో కాకుండా.. సాధారణ కాగితాలపై, చిన్న స్లిప్‌లపై పంపిస్తారు. ఇలా వచ్చిన సమాచారం చూసుకున్న తరువాత.. సదరు పైస్థాయి నేతలు, అధికారులు ఆ కాగితాన్ని లేదా.. సమాచారం వచ్చిన దానిని కాల్చిపారేస్తారని నిఘా వర్గాల్లో పనిచేసే నిపుణులు చెబుతున్నారు.దీనివల్ల అటు ఎవరు ఆదేశించారనేది తెలియదు.. ఆ సమాచారం ఏమిటనేది కూడా మిగలదు. దీనితో ఇదంతా కేవలం డ్రామాగా మిగులుతుందని నిఘా వర్గాల నిపుణులు విశ్లేషి స్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న సిట్ విచారణలో కూడా ఏ సమాచారం.. ఎవరి గురిం చి..



ఎప్పుడు కావాలని ఎవరు ఆదేశించారనేది తెలియదు. సీఎం నుంచి కిందిస్థాయి పోలీసు కానిస్టేబుల్ వరకు దీనిని ఎవరూ నిర్ధారించలేదు. అలాగే వచ్చిన సమాచారం ఏమిటనేది ఎక్కడా రికార్డులు ఉండవు. ఫైళ్లు అసలే ఉండవు. అంటే అది నిజమని చెప్పే ఒక్క సాక్ష్యం కూడా లేదనే చెప్పవచ్చు. కేసు ఇక కోర్టులో ఏం నిలుస్తుంది.? అని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.వాస్తవానికి ప్రభుత్వం గతంలో జరిగిన సంఘటనలకు, ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ వేసి విచారణ చేయిస్తోంది. ఇప్పుడు విచారణలో ఏం తేలినా.. అప్పట్లో ప్రతిపక్ష నేతలు, ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, ప్రత్యర్థులు ఏం చేశారనే సమాచారం కూడా ఇప్పుడు విచారణ ఎదుర్కొంటున్న వారికి తెలిసి ఉంటుందని.. అయితే బయటపెట్టలేని పరిస్థితుల్లో ఉండటంతో వాటికీ విలువ ఉండదని విశ్లేషకులు అంటున్నారు.ఇప్పుడు విచారణ చేయిస్తున్న ప్రభుత్వానికి కూడా సమాచారం తెలిసినా.. ఏం చేయలేని పరిస్థితే ఉంటుందని.. వారంటున్నారు. ఇలా రెండు పక్షాలు కూడా కేవలం రాజకీయ డ్రామాను రసవత్తరంగా నడిపించడానికే విమర్శలు, ప్రతివిమర్శలు చేస్తుంటారని వారంటున్నారు.వాస్తవానికి తాజాగా బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ఒకానొక సందర్భంలో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ అనేది ఉత్తిదేనని.. ఇప్పటి వరకు ఎందుకు ఒక్కరిని కూడా ఈ కేసులో అరెస్టు చేయలేదని విమర్శించడం గమనార్హం. అయితే విచారణలే తప్పితే.. అరెస్టులు ఉంటాయనే సూచనలు కూడా కనపడటం లేదు. అంటే ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలు నిజమనే అనుమానాలు బలపడుతున్నాయి.

# సాగులో ఉన్న భూములకే రైతు భరోసా

- మొదటి పేజీ తరువాయి

అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 10,600 రెవెన్యూ గ్రామాల్లో పంటల విస్తీర్ణం లెక్కలు పూర్తి చేశారు. విలేజ్ రెవెన్యూ మ్యాప్‌లు లేని 870 గ్రామాలను మినహాయించి మిగిలిన ప్రాంతాల్లో విశ్లేషణ పూర్తిచేశారు. రాష్ట్రంలో సాగుకు యోగ్యమైన మొత్తం భూమి 1.53 కోట్ల ఎకరాలు కాగా, ఇందులో 8 నుంచి 12 శాతం వరకు అంటే సుమారు 20 లక్షల ఎకరాలకు పైగా భూమిని పంటలు వేయకుండా ఖాళీగా ఉంచినట్టు సర్వేలో తేలింది. గత వానాకాలం పంటల విస్తీర్ణానికి సంబంధించిన పూర్తి నివేదిక త్వరలోనే ప్రభుత్వం చేతికి అందనున్నది. దేశంలోనే మొదటిసారిగా శాటిలైట్ ఆధారిత టెక్నాలజీతో పంటల విస్తీర్ణం లెక్కింపును చేపట్టగా.. నీటి లభ్యత తక్కువగా ఉన్న జిల్లాల్లో ఖాళీ భూముల శాతం అధికంగా ఉన్నట్టు తేలింది. ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సాగునీటి సౌకర్యాలు తక్కువ కావడంతో అక్కడ ఖాళీ భూములు ఎక్కువగా కనిపిస్తున్నాయి. నీటి వసతి మెరుగ్గా ఉన్న జిల్లాల్లో సాగు చేయకుండా ఉంచిన భూములు తక్కువగా ఉన్నట్టు అధ్యయనంలో తేలింది. ఒక గ్రామంలో 500 ఎకరాల సాగు యోగ్య భూమి ఉంటే, 400 నుంచి 450 ఎకరాల్లో మాత్రమే పంటలు వేస్తున్నారని శాటిలైట్ ఇమేజెస్ స్పష్టం చేశాయి.

**92 శాతం కచ్చితత్వం:**

శాటిలైట్ సర్వేకు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ఇమేజెస్‌ను ప్రతి 12 రోజులకు సేకరిస్తున్నారు. స్విట్జర్లాండ్‌కు చెందిన సార్ మ్యాప్ ఎస్ఏఆర్ ఎంఏపీ, సంస్థతో ఒప్పందం చేసుకుని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా డేటాను విశ్లేషిస్తున్నారు. 4



నెలల పంట కాలంలో 10 సార్లు శాటిలైట్ ఇమేజెస్ ఆధారంగా విశ్లేషణ చేసి, 92 శాతం కచ్చితత్వాన్ని సాధిస్తున్నట్టు క్షేత్ర స్థాయి పరిశీలనల్లో తేలింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సెంటర్లు, రిమోట్ సెన్సింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో ఈ టెక్నాలజీని అమలు చేస్తున్నారు. మున్ముందు సొంతంగానే ఈ వ్యవస్థను నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**పంటల బీమా నుంచి పారదర్శకత వరకు:**

ఈ శాటిలైట్ మ్యాపింగ్‌తో పంట బీమా అమలులో రైతులకు నష్టపరిహారం సకాలంలో అందడమే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కొనుగోళ్లు, అమ్మకాల్లో పారదర్శకత తీసుకురావడానికి ఉపయోగపడనుంది. ప్రభుత్వ పథకాలు అర్హులైన రైతులకే చేరేలా ఈ లెక్కలు సహాయపడతాయి. సాగు భూములను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడానికి క్షేత్ర స్థాయి అధికారులు విశ్లేషణ చేస్తారని అధికారులు చెప్తున్నారు. చీడపీడలు, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంట నష్టాన్ని అంచనా వేయడానికి కూడా ఈ టెక్నాలజీని వినియోగిస్తారు.

**పైలెట్ ప్రాజెక్టు సక్సెస్.. రాష్ట్రవ్యాప్త అమలుకు సన్నాహాలు:**

గతంలో పంటల నమోదు కోసం ప్రత్యేక యాప్‌ను అందు బాటులోకి తెచ్చిన ప్రభుత్వం. 20 జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా శాటిలైట్ సర్వే నిర్వహించింది. నిరుడు డిసెంబర్ 20 నుంచి 23 వరకు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ సర్వే జరిగింది. 144 మండలాల్లోని 318 క్లస్టర్లలో ప్రక్రియ పూర్తి చేసి, సాగు భూములను కచ్చితంగా లెక్కించారు.ఇదివరకే నిర్ణయం:సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇప్పటికే స్పష్టం చేశారు. సాగు భూముల గుర్తింపు కోసం శాటిలైట్ సర్వే నిర్వహిస్తారని, గ్రామాల్లో సర్వే నంబర్లవారీగా ఏఈవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి కచ్చిత వివరాలు సేకరించి లోటు పాట్లు సరిచేస్తారని సమాచారం. అగ్రికల్చర్ యూనివర్సిటీ రూపొందించిన పంటల వివరాలను ఈనెల 14 తర్వాత సర్కారుకు అందిస్తే, టెక్నికల్ కమిటీలో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకోనున్నది.

# ఎన్నికల చిత్రాలు...

## ప్రత్యక్ష రాజకీయ పోటీగా బంధుత్వాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:**తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో చాలా విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. ఓటర్లను ఆశ్చర్యానికి గురిచేసే విధంగా జరుగుతున్న సంఘటనలు చాలా మున్సిపాలిటీల్లో కనిపిస్తున్నాయి. కుటుంబాలు, సంబంధాలు, వయస్సు, పేర్ల సారూప్యత... ఇలా ఎన్నో అంశాలు ఈ ఎన్నికలకు ప్రత్యేక రంగు పులుముతున్నాయి. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాలిటీలో చోటు చేసుకున్న ఘటన ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రెండో వార్డు నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరి పేర్లు మాత్రమే కాదు... ఇంటిపేర్లు కూడా ఒకటే --- బీసోళ్ల సంధ్యారాణి. ఇద్దరి భర్తలు వరుసకు అన్నదమ్ములు కావడం ఇందులో మరింత ట్విస్ట్. దీంతో ఓటర్లు బ్యాలెట్ ముందు కాసేపు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అభ్యర్థుల పేర్ల కంటే పార్టీ గుర్తును గుర్తుంచుకోవాలని రెండు పార్టీలూ తమ ప్రచారంలో పదే పదే చెబుతున్నాయి. ఈ కన్ఫ్యూజన్ చివరికి ఎవరికి లాభం చేస్తుందన్నది ఆసక్తిగా మారింది.సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో ఇంకో ఆసక్తికర విషయం కనిపిస్తోంది. 83 ఏళ్ల మహిళా రైతు దొండపాటి కాంతమ్మ ఎన్నికల బరిలోకి దిగింది. ఈ విషయం అక్కడ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. వయస్సు పెరిగినా ఉత్సాహం తగ్గలేదని నిరూపిస్తూ... వ్యవసాయ పనులతో పాటు ప్రజల మధ్య చురుగ్గా ఉండే ఆమె, ఎనిమిదో వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇదే మున్సిపాలిటీలో మూడో వార్డులో ఆమె కుమారుడు కూడా పోటీలో ఉండటం కుటుంబ రాజకీయానికి ఓ సింపుల్ ఎగ్జాంపుల్. మిర్యాలగూడలో తండ్రీ--కొడుకులు వేర్వేరు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలవడం కూడా స్థానికంగా చర్చకు దారి తీసింది. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు నాయకులు ప్రజా తీర్పు కోరడం రాజకీయంగా ఆసక్తికర సమీకరణంగా మారింది. దేవరకొండలో అక్కాచెల్లెళ్లు ఎన్నికల రంగంలో నిలవడం మరో హైలైట్.



ఐదో వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా జక్కుల రాజేశ్వరి పోటీ చేస్తుండగా, ఆమె అక్క కొండ్ర మల్లేశ్వరి 20వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు. గతంలో అదే వార్డులో గెలిచిన మల్లేశ్వరికి ఈసారి పార్టీ టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేస్తోంది. భువనగిరి మున్సిపాలిటీలో అయితే రాజకీయ వ్యూహాలు కొత్త మలుపు తీసుకున్నాయి. ఛైర్మన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో ప్రధాన పార్టీల నేతలు తాము పోటీ చేయకుండా తమ భార్యలను బరిలోకి దించారు. అధికారం ఇంట్లోనే ఉండాలన్న వ్యూహంతో కుటుంబ సభ్యుల్ని ముందుకు తేవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మొత్తం 35 వార్డుల్లో 17 మహిళలకు రిజర్వ్ కావడంతో మహిళా అభ్యర్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది.వికారాబాద్ మున్సిపాలిటీలో ఓ అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఏకగ్రీవమై.. సాయంత్రానికి కాంగ్రెస్ పార్టీలో చేరింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పి.విజయకుమార్ సతీమణి విజయలక్ష్మి 15వ వార్డు నుంచి బీఆర్ఎస్ తరఫున నామినేషన్ వేశారు. చివరి రోజు పోటీలో ఉన్న మిగతా అభ్యర్థులచే నామినేషన్లు ఉపసంహరింపజేశారు. దీంతో ఆమె ఏకగ్రీవమయ్యారు. ఆ కొద్దిసేపటికే భార్యాభర్తలు ఇద్దరూ కనిపించకుండా పోయారు. బీఆర్ఎస్ నేతలు ఫోన్లు చేసినా స్పందించలేదు. ఫోన్లు స్విచాఫ్ చేసుకొని పార్టీ నాయకులకు అందుబాటులో లేకుండాపోయారు. సాయంత్రానికి వారు కాంగ్రెస్ గూటికి చేరినట్లు వచ్చిన సమాచారం అందింది. దీంతో బీఆర్ఎస్ నేతలు నివ్వెరపోయాయి. ఈ ఎన్నికల్లో మరో స్పష్టమైన ట్రెండ్ కనిపిస్తోంది. కుటుంబ రాజకీయాల పెరుగుదల. భార్యాభర్తలు, తండ్రీకొడుకులు, అక్కాచెల్లెళ్లు... ఇలా బంధుత్వాలు ప్రత్యక్ష రాజకీయ పోటీగా మారుతున్నాయి. అదే సమయంలో వృద్ధులు కూడా వెనుకడుగు వేయకుండా పోటీకి దిగడం ప్రజాస్వామ్యంపై ఉన్న విశ్వాసాన్ని సూచిస్తోంది. సో తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ఈసారి కేవలం ఓట్ల యుద్ధం మాత్రమే కాదు... సంబంధాల రాజకీయాలు, వ్యూహాల ఆట, భావోద్వేగాల పోటీగా మారాయి. పేర్లు ఒకటైనా.... కుటుంబాలు వేర్వేరు అయినా... చివరికి తీర్పు మాత్రం ఓటరుదే. ఈ ఆసక్తికర సమీకరణాల్లో విజయం ఎవరిని వరించబోతోందో చూడాలి.

# మున్సిపల్ ఎన్నికల్లో ట్రయాంగిల్ ఫైట్..

- మొదటి పేజీ తరువాయి



అభ్యర్థులను నిలబెట్టి బలమైన ఉనికిని చాటుతోంది. అయితే, అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రత్యర్థులను అణచివేస్తున్నారనే ఆరోపణలను కాంగ్రెస్ ఎదుర్కొంటోంది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలోని తన కంచుకోటలను కాపాడుకోవాలన్న పట్టుదలతో ఉంది. బీజేపీ కేంద్ర నిధుల వినియోగం, హిందూత్వ ఎజెండా,స్థానిక సమస్యలపై ఛార్జ్‌షీట్ల విడుదల ద్వారా దూకుడుగా ప్రచారం చేస్తోంది. పట్టణ ఓటర్లు తమవైపే ఉన్నారనే ధీమాతో అర్బన్ ఏరియాల్లో కమలం జెండా ఎగురవేయాలని చూస్తోంది. ఇదే సమయంలో, బీఆర్ఎస్ ఈ ఎన్నికలను తమ మనుగడకు అత్యంత కీలకంగా భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన పట్టణ ప్రగతి పనులను వివరిస్తూ, కేటీఆర్ , హరీష్ రావు నేతృత్వంలో కేడర్‌ను సమాయత్తం చేస్తోంది. త్రిముఖ పోటీ జరుగుతున్న ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే దక్షిణ తెలంగాణలో సాగుతోంది. దక్షిణ తెలంగాణ మున్సిపాలిటీల్లో పార్టీల కంటే అభ్యర్థుల ఎంపిక, రెబెల్స్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. టికెట్ దక్కని నాయకులు స్వతంత్రులుగా బరిలోకి దిగడం అన్ని పార్టీలకూ తలనొప్పిగా మారింది. ఓట్లు చీలితే అది ఎవరికి లాభిస్తుందనేది అంచనాలకు అందడం లేదు. ఈ మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థలకే పరిమితం కాకుండా, రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయం ఎవరు అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వబోతున్నాయి. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిరూపించుకుంటే, రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యర్థిగా నిలుస్తుంది. లేకపోతే బీఆర్ఎస్ తన స్థానాన్ని కాపాడుకుంటుంది. అందుకే హోరాహోరీగా ప్రయత్నాలు చేస్తోంది.

# నువ్వా, నేనా అన్నట్టు ప్రచారం...

- మొదటి పేజీ తరువాయి

చేయడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో సామాన్య ఓటర్లలో అసలు కాంగ్రెస్ పోటీలో ఉందా? లేక ముందే చేతులెత్తేసిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.క్షేత్రస్థాయిలో పార్టీ గ్రాఫ్ పడిపోతుండటంతో అప్రమత్తమైన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. వరుస సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో జోష్ నింపేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, అభ్యర్థుల్లో కదలక లేకపోవడం ఆయనకు కూడా తలనొప్పిగా మారింది. నాయకులు మేకప్ వేస్తున్నా, క్షేత్రస్థాయిలో 'సీన్' మాత్రం రివర్స్లో ఉండటం గమనార్హం.పార్టీ అంతర్గత వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. దీని వెనక ప్రధానంగా మూడు కారణాలు వినిపిస్తున్నాయి.అంతర్గత కుమ్ములాటలు... టికెట్ల కేటాయింపులో జరిగిన జాప్యం, అసంతృప్త నేతల సహాయ నిరాకరణ పార్టీని దెబ్బతీస్తోంది. మరో పక్క నాయకత్వ లోపం తేట తెల్లమవుతుంది. స్థానిక నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో క్యాడర్ ఎటు వెళ్లాలో తెలియక అయోమయంలో ఉంది.గెలుపుపై ధీమా లేకపోవడంతో అభ్యర్థులు ఖర్చు పెట్టేందుకు వెనకాడుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. నాయకులు ఏసీ రూముల్లో సమావేశాలు పెడితే ఓట్లు రావు, ప్రజల్లోకి వస్తేనే ఫలితం ఉంటుంది అని కాంగ్రెస్ సానుభూతిపరులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం.మొత్తానికి మొయినాబాద్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనుకున్న కాంగ్రెస్ కల, ప్రస్తుత 'ప్రచారలోపం' చూస్తుంటే కల్లగానే మిగిలిపోయేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తక్షణమే వ్యూహం మార్చకపోతే 'చేయి' జారిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# పార్టీపై కసరత్తు తీవ్రం చేసిన కవిత

- మొదటి పేజీ తరువాయి



కేటాయించడాన్ని బట్టి చూస్తే, ఆ పార్టీకి బీసీలపై ఉన్న ప్రేమ ఎంతో అర్థమవుతుందని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదని, కానీ ప్రస్తుత పార్టీ తీరు సరిగ్గా లేదని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికను కవిత వెల్లడించారు. తాము ఒక కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని, దీనికి సంబంధించి మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. మరో మూడు నెలల్లో పార్టీ ఏర్పాటు ప్రక్రియ మొత్తం పూర్తవుతుందని ఆమె స్పష్టం చేశారుప్రభుత్వానికి సూచనలు: కేవలం విపక్షాలనే కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆమె విమర్శలు చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదని హితవు పలికారు. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తానని, తన మాటల్లో నిజాయితీ లేకపోతే ప్రజలే నిలదీస్తారని కవిత పేర్కొన్నారు.


# ఆయిల్ ఫామ్ పంటను పండించేందుకు ముందుకు రావాలి

- మొదటి పేజీ తరువాయి



ఉన్న ఈ ఫ్యాక్టరీ ఉత్తర తెలంగాణ వరప్రదాయంగా మారుతుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పండిన ఆయిల్ ఫామ్ పంటను ఇక్కడ ప్రాసెస్ చేసే కెపాసిటీ ఈ ఫ్యాక్టరీ కి ఉంది. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన సంతకం పెట్టిన. ఒకటిన్నర సంవత్సరంలోనే ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేశాము. ఆరోజు ఆయిల్ ఫామ్ గెల ఒక మెట్రిక్ టన్నుకు 12000 రూపాయలు మాత్రమే ఉండే ఇప్పుడు 24,456 రూపాయలుగా పెరిగింది. మన రాష్ట్రంలో నిర్ణయించే ఆయిల్ ఫామ్ గెలల ధరనే దక్షిణ భారత దేశంలో అమలవుతుందని అన్నారు. రాష్ట్రంలో మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఆల్ఫా మొక్కలను పెట్టడం జరిగింది అవి కోతకు రాగానే ఫ్యాక్టరీ అందుబాటులో ఉండాలని వేగంగా నిర్మించడం జరిగింది. ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించడంతో పాటు ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. దేశంలో ప్రస్తుతం 12 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుంది. ఇంకా దేశంలో 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగు చేయవలసిన అవసరం ఉంది. సిద్దిపేట జిల్లాలో 14 నుండి 15 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుంది. లక్ష కోట్ల రూపాయల విలువైన ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాము. రైతులకు ఎలాంటి నష్టం కలగజేయని ఆయిల్ ఫామ్ పంటను పండించేందుకు ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డైరెక్టర్ మరియు ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ భాష, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, ఆయిల్ ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బరువు తగ్గాలనుకునే వారికి అసలు గ్రీన్ టీ ఎలా సహాయం చేస్తుంది



అధికంగా ఉండే మన శరీర బరువే అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఈ విషయాన్ని వైద్యులు తరుచూ చెబుతూ ఉండడంతో మనలో చాలా మందికి ఆరోగ్యం మీద స్పృహ వచ్చిందనే చెప్పవచ్చు.దీంతో శరీర బరువును అదుపులో ఉంచుకోవడానికి మనలో చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. రోజూ వ్యాయామం చేయడం, కఠినమైన ఆహారాన్ని తీసుకోవడం, తగినంత నీటిని తాగడం, అధిక క్యాలరీలను తగ్గించడం, ఇష్టమైన ఆహారాన్ని వదులుకోవడం ఇలా అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక బరువు తగ్గాలని ఆహారాన్ని కూడా తక్కువగా తీసుకుంటూ ఉంటారు. దీంతో ఆకలితో అనేక బాధలు పడుతూ ఉంటారు. అయితే బరువు తగ్గాలనుకునే వారు అనవసరమైన ఆకలి బాధలు పడాల్సిన అవసరం లేదని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే ఆకలి బాధలను నియంత్రించడానికి ఒక చిట్కాను కూడా చెబుతున్నారు.ఆకలిని నియంత్రిస్తుంది..బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు గ్రీన్ టీని తీసుకోవడం మంచిదని వారు చెబుతున్నారు. గ్రీన్ టీ లో ఎపిగాల్లోకాచెటిన్ గాలేట్ ( ఇజిసిజి) అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆకలిని నియంత్రించే అడిపోనెక్టిన్ అనే హార్మోన్ ను ఎక్కువగా ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఆకలి నియంత్రణలో ఉండడం వల్ల అతిగా తినాలనే కోరిక తగ్గుతుంది. చాలా మంది బరువు తగ్గాలనుకున్నప్పటికీ ఆకలిని నియంత్రించుకోలేక ఏదో ఒకటి తింటూ ఉంటారు. అలాంటి వారు గ్రీన్ టీని తీసుకోవడం వల్ల ఆకలి తగ్గి బరువును అదుపులో ఉంచుకోగలుగుతారు. అలాగే కొందరిలో విపరీతమైన ఆకలి ఉంటుంది. ఆకలిని వాళ్లు అస్సలు తట్టుకోలేక ఎప్పుడూ చూసినా తింటూనే ఉంటారు. అలాంటి వారు కూడా గ్రీన్ టీని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.చక్కెర స్థాయిలు అదుపులో..మీరు ఆకలిని నియంత్రించుకోవాలనుకుంటే ఇజిసిజి అధికంగా ఉండే గ్రీన్ టీని తాగడం మంచిది. అంతేకాకుండా గ్రీన్ టీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గ్రీన్ టీని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.బరువు తగ్గాలనుకునే వారు గ్రీన్ టీని తాగడంతో పాటు అనవసరమైన ఆకలిని నియంత్రించుకోవడానికి భోజనానికి ముందు ఇసాబ్‌గోల్ తీసుకోవడం చేయాలి. అలాగే ఆహారంలో ఎక్కువగా ప్రోటీన్, ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. దీంతో ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. చిరుతిండి తినాలనే కోరిక తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే ప్రయాణానికి ఆకలి బాధలు అడ్డుగా ఉండకూడదు అనుకునే వారు ఆకలిని నియంత్రించుకోవాలనుకునే వారు ఈ చిట్కాను పాటించడం మంచిది.

**పొట్ట చుట్టూ సమస్యలే**

ఫ్యాటీ లివర్, కొలొరెక్టల్, పేగు సంబంధిత వ్యాధులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అధిక క్యాలరీలతో కూడిన ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్స్, మద్యపానం, అస్థిర జీవనశైలి తదితర కారణాలతో ఈ సమస్యలు యువతలోనే ఎక్కువగా చూస్తున్నాం. మన దేశంలో నమోదవుతున్న కొలొరెక్టల్ క్యాన్సర్ కేసుల్లో 30–40 శాతం మంది 50 ఏళ్లలోపు వారే ఉండటం ఆందోళన కలిగించే అంశం.

**క్యాన్సర్ దాడి**

ఈ మధ్య కాలంలో బ్రెస్ట్, ఒవేరియన్, గ్యాస్ట్రో ఎంటెస్టినల్ వంటి క్యాన్సర్లు ఎక్కువగా యువతలోనే కనిపిస్తున్నాయి. వయసుతో సంబంధం లేని ఈ వ్యాధిపై జన్యు లక్షణాలు, జీవనశైలి, పర్యావరణ ప్రభావాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మొత్తంగా చూస్తే, గుండె, మెటబాలిక్, కాలేయం, మూత్రపిండాలు, న్యూరాలజీ, జీర్ణవ్యవస్థలకు సంబంధించిన నివారించగల దీర్ఘకాలిక వ్యాధుల్లో 10–15 శాతం పెరుగుదల కనిపిస్తుంది. వీటిలో చాలా వ్యాధులను ప్రారంభదశలో స్క్రీనింగ్, జీవనశైలి మార్పులు, సమయానికి వైద్య పరీక్షల ద్వారా నివారించగలిగినవే.

**వారిపై తీవ్ర ప్రభావం**

మారుతున్న జీవనశైలి, పని ఒత్తిడి కారణంగా కొన్ని రంగాల్లో పనిచేసే ఉద్యోగులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. అందులో ముఖ్యంగా ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో పని చేసే యువత రోజుకు పది గంటలకు పైగా ఒకే చోట కూర్చుని పనిచేయడం, సరైన వ్యాయామం లేకపోవడం, ఎక్కువగా జంక్ ఫుడ్, ప్రాసెసింగ్ ఫుడ్‌పై ఆధారపడటం వల్ల అనారోగ్య సమస్యల్లో చిక్కుకుంటున్నారు. దేశ జీడీపీ, అభివృద్ధికి వెన్నెముకగా ఉండాల్సిన యువత అనారోగ్యం పాలవ్వడం దేశ భవిష్యత్తుకే ముప్పుగా పరిణమిస్తున్నది. ఈ అంశాన్ని ప్రతిఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలి. జబ్బు వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే, జబ్బు రాకుండా చూసుకోవడం ప్రధానం అని గ్రహించాలి. జీవనశైలిలో మార్పుల ద్వారా వ్యాధులను వృద్ధాప్యం వరకు వాయిదా వేయవచ్చు.

**ఆర్థికంగా దెబ్బ**

కార్పొరేట్ ఎంప్లాయి మొదలుకొని, సాధారణ ఉద్యోగి వరకు ఆరోగ్య బీమాపై అవగాహన కలిగి ఉంటున్నారు. ఉద్యోగంలో చేరగానే.. హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారు. అయితే హెల్త్ ఇన్సూరెన్స్ చికిత్సకు అయ్యే ఖర్చును భరిస్తుందేమో కానీ, వ్యాధులను రాకుండా అడ్డుకోదు కదా! ఇక ఇన్సూరెన్స్ లేనివారి పరిస్థితి అగమ్య గోచరం. ఒక వ్యక్తి ఆస్పత్రి పాలైతే.. ఆ భారం కుటుంబం అంతా మోయాల్సి వస్తుంది. తీవ్రమైన వ్యాధులు తలెత్తితే.. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగులుతుంది. ఇలా జరగొద్దంటే?ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తించాలి. అందుకు తగ్గ జీవనశైలిని పాటించాలి. వ్యాధులను ప్రారంభదశలోనే గుర్తించడం వల్ల.. పెను ముప్పును తప్పించుకోవచ్చు.


# డబుల్ డిన్నర్ ట్రబుల్స్



ఆలస్యంగా తినడం అందరి సమస్యే. ఒక్కోసారి సమయం కలిసొచ్చి.. తినాల్సిన సమయం కంటే ముందే తింటారు. ఆలస్యంగా నిద్రపోవడం, రాత్రి పని చేసేవాళ్లకు అర్ధరాత్రి మళ్లీ ఆకలవుతుంది.రాత్రి రెండో డిన్నర్ లాగించేస్తారు. తరచుగా డబుల్ డిన్నర్ తినేవాళ్లకు ఆకలి సమస్యలు ఉంటాయి. నిద్రలేమి, అధిక బరువు అదనపు సమస్యలు తప్పవని ఆహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఓటీటీలో షోలు చూస్తూ, థియేటర్లో సినిమాలు, క్రికెట్ మ్యాచ్‌లు, మ్యూజిక్ కాన్సర్ట్, ట్రావెల్, రాత్రి వేళ ఉద్యోగ విధులు చేసేవాళ్లలో చాలామంది డబుల్ డిన్నర్ సమస్య ఎదుర్కొంటున్నారు. డిన్నర్ సరైన సమయానికే చేసినా.. రాత్రి ఎక్కువ సమయం మేల్కొని ఉండటం వల్ల వీళ్లకు మళ్లీ ఆకలవుతుంది. అప్పుడు భోజనం, లేకపోతే ఇష్టమైన స్నాక్స్‌ని కడుపునిండా ఆరగిస్తారు. అప్పటికే మొదటి డిన్నర్ ద్వారా శరీరానికి కావాల్సినంత ఎనర్జీ అందుతుంది.(సెకండ్) డిన్నర్‌కి నిద్ర పోవడానికి మధ్య తక్కువ సవయం ఉంటే తిన్నది జీర్ణం కాదు. ఫలితంగా నిద్ర సరిగ్గా పట్టదు. రెండోసారి తిన్నది శరీర అవసరాలకు ఉపయోగపడదు. అప్పటికే మొదటి డిన్నర్ నుంచి తయారైన గ్లూకోస్ శరీరానికి కావాల్సిన శక్తినిస్తుంది. సెకండ్ డిన్నర్‌లో తిన్న ఆహారం జీర్ణమైన తర్వాత కొవ్వుగా మారి, శరీర బరువును పెంచుతుంది. పార్టీలు, స్నేహితులతో షికార్లు చేస్తూ డాబా హోటళ్లు, రెస్టారెంట్లలో అర్ధరాత్రి తినేవాళ్లలో చాలామంది డబుల్ డిన్నర్ ఆరగించేవాళ్లే! ఇలా తినడం సరదాగా ఉంటుంది. కానీ, ఆరోగ్యానికి మాత్రం తీవ్రంగా హాని చేస్తుంది.సమయానికి పడుకునేవాళ్లకు తొందరగా రాత్రి భోజనం చేయడం మేలు చేస్తుంది. కానీ, ఆలస్యంగా పడుకునేవాళ్లు తొందరగా భోజనం చేస్తే ఆకలి సమస్య, అమితంగా తినడం సమస్యలు తప్పవు. కాబట్టి పడుకునే వేళల్ని, తినే వేళల్ని వృత్తికి తగ్గట్టుగా మార్చుకోవాలి.ఎన్ని గంటలకు పడుకుంటారో, దానికి మూడు గంటల ముందు తినడానికి ప్లాన్ రెడీ చేసుకోవాలి.రాత్రివేళ ఒకేసారి తినే పద్ధతి పాటించాలి. పగలు తిన్నట్టుగా భోజనం తర్వాత మరేదీ తినకూడదు.తిన్న తర్వాత నడవడం, ఏదైనా చిన్న పని చేస్తూ ఉండాలి. అప్పుడు తిన్న ఆహారం జీర్ణమవుతుంది. అధిక బరువు, ఆకలి, నిద్ర సమస్యలు ఉండవు.రాత్రి భోజనంలో ప్రొటీన్, ఫైబర్, హెల్తీ ఫ్యాట్ ఉండేలా చూసుకుంటే తేలికగా జీర్ణమవుతుంది. ఆకలి సరిగా ఉంటుంది.

# జాగ్రత్త మిత్రమా!.. వ్యాధుల ఉచ్చులో చిక్కుకోవద్దు

తస్మాత్ జాగ్రత్త! అన్ని విషయాల్లోనూ పెద్దలు చెప్పే మాట ఇది. ముందుచూపు ఉన్నవాడే ముందడుగు వేయగలడు. ఆర్థిక విషయాల్లోతప్పటడుగు వేస్తే.. రెండేండ్లకో, మూడేండ్లకో కోలుకునే అవకాశం ఉంటుంది. ఆరోగ్యం విషయంలో ఈ సూత్రం చెల్లదు. 'నాకేమవుతుంది!' అన్న నిర్లిప్త ధోరణి మిమ్మల్ని రోగాల విష వలయంలోకి నెట్టేయొచ్చు. ఆరోగ్య బీమా ఉంటే.. చికిత్సకయ్యే ఖర్చులు మీదపడకుండా ఉంటాయి కానీ, మీ బీమా రోగం రాదన్న ధీమా ఇవ్వదు కదా!! మరెలాగంటారా?!ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమబద్ధమైన జీవనశైలితో రాగల రోగాలను అడ్డుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఎలాంటి వ్యాధులనైనా నయం చేసే శక్తి ఆధునిక వైద్యరంగానికి ఉంది! కానీ, అదే సమయంలో వేగంగా పెరుగుతున్న రోగాలు వైద్యులకూ సవాళ్లు విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం అంటున్నారు వైద్యులు. గతంతో పోలిస్తే.. ఈ మధ్య కాలంలో ఎలాంటి వ్యాధులు పెరుగుతున్నాయి, అందుకు కారణాలేంటి? మారుతున్న జీవనశైలి మనిషి ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నది? తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం!ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్' నానుడి ఆరోగ్యానికి సంబంధించినదే! సంపాదన వేటలో పరుగులు తీస్తున్న మనిషి ఆరోగ్యాన్ని చాలా నిర్లక్ష్యం చేస్తున్నాడు. దీనికితోడు జిహ్వ చాపల్యాన్ని చంపుకోలేక, అలవాట్లు మానుకోలేక, వ్యాయామం చేసే తీరిక లేక? ఇలా రకరకాల కారణాలతో రోగాలను కొని తెచ్చుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో నడి వయసులోనే దవాఖానల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముప్పయ్ ఏండ్లలోనే గుండె జబ్బులు పలకరిస్తున్నాయి. నలభై రాకముందే కిడ్నీలు మొరాయిస్తున్నాయి. డబ్బుల్లో రావాల్సిన నరాల సమస్యలు? యాభై రాకముందే ముంచుకొస్తున్నాయి. దీనికంతటికీ కారణంఆరోగ్యంపై శ్రద్ధ లేకపోవడమే!




**ముప్పయ్ రాకుండానే.. గుండెకు ముప్పు**

ఒకప్పుడు యాభై ఏండ్లు దాటాక గానీ, గుండె సమస్యలు పలకరించేవి కావు. కానీ, ఇప్పుడు ముప్పయ్‌లోకి అడుగు పెట్టకముందే గుండె సంబంధిత రుగ్మతలు వస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది, 20–30 ఏళ్లలోపు వయసు వారు కూడా తీవ్రమైన గుండె జబ్బులకు గురవడం విచారకరం. అయితే చిన్న వయసులోనే గుండె సంబంధిత వ్యాధులకు గురైనవారిలో ఎక్కువ శాతం రక్తపోటు లేదా అధిక కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నట్టు పరిశోధనలు చెబుతున్నాయి. ఈ తరహా సమస్యల్లో చిక్కుకుంటున్న వాళ్లు కనీస ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోకపోవడం గమనార్హం. తాజా అధ్యయనాల ప్రకారం గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగుల్లో సుమారు 30 శాతం మంది 30 ఏళ్లలోపు వారే ఉంటున్నారట. వీరంతా అసహజమైన జీవనశైలి కారణంగానే ఇలాంటి వ్యాధులతో బాధపడుతున్నారు. గణాంకాల ప్రకారం భారతదేశంలో 40 ఏళ్లలోపు వయసున్న ప్రతి నలుగురిలో ఒకరికి గుండెపోటును చూస్తున్నాం. సరైన జీవనశైలి, వ్యాయామం, నడక, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం ద్వారా గుండెకు వచ్చే జబ్బులను చాలా వరకు నియంత్రించవచ్చు.యువతలో బలహీనతన్యూరాలజిస్టుల నివేదికల ప్రకారం స్ట్రోక్ కేసులను పరిశీలిస్తే, దాదాపు మూడోవంతు యువతలోనే నమోదవుతున్నాయి. దీనికి అధిక రక్తపోటు, పొగ తాగడం, మద్యం సేవించడం, ఒకేచోట ఎక్కువ సేపు కూర్చుని ఉండే ఉద్యోగాలు చేయడం వల్ల న్యూరాలజీ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకోకుండా.. ముందస్తుగా మేల్కొనాలి. దురలవాట్లకు చెక్ పెట్టాలి. వర్క్ ?స్టైల్‌నిమీ ఆరోగ్యానికి తగ్గట్టుగా డిజైన్ చేసుకోవాలి. ఆరోగ్యపరంగా ఏదైనా అసౌకర్యాన్ని గుర్తించిన వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి. పీడిస్తున్న మధుమేహంజీవనశైలి రుగ్మతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కాస్త అలవాట్లు పక్కదారి పట్టినా.. మధుమేహం దాడి చేస్తున్నది. గతేడాది యువ ఉద్యోగులు, విద్యార్థుల్లో మధుమేహం, ఊబకాయ సమస్య అనూహ్యంగా పెరగడం కనిపించింది. ఎండోక్రైనాలజీ విభాగం గణాంకాల ప్రకారం, టైప్–2 మధుమేహం యువతలో వేగంగా పెరుగుతున్నది. సుమారు 40 శాతం మందికి తమకు డయాబెటిస్ ఉందన్న విషయమే తెలియకపోవడం గమనార్హం. అంతేకాదు, మధుమేహ బాధితుల్లో 50 శాతం మందిలో వ్యాధి అస్సలు నియంత్రణలో ఉండటం లేదట. దీనివల్ల మూత్రపిండాల సమస్యలు, గుండె వ్యాధులు, సంతానలేమి తదితర సమస్యలు చాపకింద నీరులా విస్తరిస్తుండటం ఆందోళన కలిగించే అంశం. నెఫ్రాలజీ రికార్డుల ప్రకారం, డయాబెటిస్, హైపర్ టెన్షన్‌ను సమయానికి గుర్తించకపోవడం వల్ల యుక్త వయసులోనే తీవ్రమైన కిడ్నీ వ్యాధుల బారినపడుతున్నారు. వీటిని ప్రాథమిక దశలో గుర్తించి, తగిన చికిత్స తీసుకుంటే ప్రమాద తీవ్రత గణనీయంగా తగ్గుతుంది.

# 14 రోజులు మానేస్తే..



పంచదార మన ఆరోగ్యానికి హానికరమని తెలిసినా అదేమీ పట్టించుకోకుండా టీ, కాఫీ, ప్రాసెస్డ్ ఫుడ్స్ పేరుతో ఏదో ఓ రూపంలో తినేస్తుంటారు. అతిగా తీసుకుంటూ బరువుతో పాటు షుగర్ లెవల్స్ పెంచుకుంటూ చాలామంది అనారోగ్యానికి గురవుతుంటారు. అయితే చక్కెరను కనీసం 14 రోజులు పూర్తిగా మానేస్తే ఎలాంటి లాభాలు ఉంటాయో తెలుసుకుందాం.తినే పదార్థాల్లో చెక్కర వేసుకోవడం వల్ల కేవలం కేలరీలు మాత్రమే పెరుగుతాయనుకుంటారు. అది మాత్రమే కాదు ఆకలి, క్రేవింగ్స్, ఇన్సులిన్, లివర్ ఫ్యాట్ లాంటి ఎన్నో సమస్యలు మెల్లగా అంటుకుంటాయి. అయితే, చక్కెరకు దూరంగా ఉండటం చెప్పినంత తేలిక కాదు. షుగర్ మానేయగానే ముందుగా క్రేవింగ్స్ పుడతాయి. దీంతోపాటు తలనొప్పి, అలసట, ఇరిటేషన్, మెదడు పనితీరు తగ్గడం వంటి సమస్యలూ పలకరిస్తాయి. ఎప్పుడెప్పుడు చక్కెరను నోట్లో వేసుకుందామా అనిపిస్తుంటుంది.అయితే, కాస్త ఓపిక పడితే చక్కెరను దూరం పెట్టమని మన శరీరానికి మెదడు చెబుతుంది. అలా ఓ 14 రోజులు చక్కెరకు పూర్తి దూరం పాటిస్తే? బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. నిద్ర నాణ్యత పెరుగుతుంది. ఫాస్టింగ్ గ్లూకోజ్ ఇంప్రూవ్ అవుతుంది. మెటబాలిజంలో మార్పు వస్తుంది. లివర్ షుగర్ తగ్గుతుంది. చక్కెర మానేయడం పెద్ద కష్టమేమీ కాదు. రోజంతా ఉపవాసం ఉండాల్సిన అవసరం లేదు. పండ్లు పుష్కలంగా తినొచ్చు. ఆహారం తీసుకోవచ్చు. చక్కెర, చెక్కరతో చేసిన పదార్థాలకు మాత్రం దూరం పాటిస్తే సరి. ఈ పద్నాలుగు రోజులు సాఫ్ట్‌డ్రింక్స్, జ్యూస్‌లు, స్వీటెన్డ్ ఆల్కహాల్ లాంటి వాటిని తీసుకోవద్దు. ఒకసారి ప్రయత్నించి చూడండి.







# సైలెంట్ హిట్‌గా మారిన 'శంబాల'
# ఆది సాయికుమార్‌కి ఊపిరి పోసిన హారర్ అడ్వెంచర్

డిసెంబర్ 25న విడుదలైన పలు సినిమాల మధ్య పెద్దగా హడావిడి లేకుండా వచ్చి అనూహ్యంగా మంచి ఫలితాన్ని అందుకున్న చిత్రం శంబాల. భారీ బ్లాక్‌బస్టర్ టాక్ కాకపోయినా, "ఒక్కసారి థియేటర్‌లో చూసేయొచ్చు" అనే పాజిటివ్ వర్డ్ ఆఫ్ మౌత్‌తో ఈ సినిమా నిలకడగా ప్రేక్షకులను ఆకర్షించింది. ముఖ్యంగా గత కొన్నేళ్లుగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆది సాయికుమార్‌కి 'శంబాల' ఒక కీలక మలుపుగా మారింది. సినిమా రిలీజ్‌కు ముందే టీజర్, ట్రైలర్‌లు ఆసక్తిని పెంచాయి. హారర్‌అడ్వెంచర్ జానర్‌లో కొత్త ప్రయత్నంగా కనిపించిన కంటెంట్‌కి థియేటర్లలో ఆదరణ లభించింది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్ల పరంగా కూడా సినిమా ఆశించిన దానికంటే మెరుగ్గా రాణిస్తోంది. మేకర్స్ విడుదల చేసిన సమాచారం ప్రకారం 'శంబాల' ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. షేర్ పరంగా చూస్తే దాదాపు రూ.11 కోట్ల వరకు వచ్చింది. మొత్తం బిజినెస్ సుమారు రూ.5 కోట్లుగా ఉండటంతో, సినిమా ఇప్పటికే మంచి లాభాల దిశగా దూసుకెళ్తోంది. ప్రస్తుత రన్ చూస్తే ఫైనల్‌గా రూ.25 కోట్ల గ్రాస్ దాటే అవకాశముందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదనంగా హిందీ వెర్షన్ రిలీజ్ కూడా ప్లాన్‌లో ఉండటంతో రెవెన్యూ మరింత పెరగనుంది.యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందిన ఈ హారర్ అడ్వెంచర్ చిత్రం శంబాల అనే పురాతన గ్రామం చుట్టూ తిరుగుతుంది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఆ గ్రామంలో 1980లలో ఓ ఉల్క పడిన తర్వాత వింత ఘటనలు మొదలవుతాయి. గ్రామస్తులు దానిని 'బండ భూతం'గా భావిస్తారు. పాలకు బదులుగా రక్తం రావడం, వరుస హత్యలు, అనూహ్య మరణాలు గ్రామాన్ని భయాందోళనలకు గురిచేస్తాయి. ఈ పరిస్థితులను పరిశీలించేందుకు ప్రభుత్వం పంపిన సైంటిస్ట్ విక్రమ్ (ఆది సాయి కుమార్) ఆ గ్రామంలో అడుగుపెడతాడు. అక్కడి దేవత కథ, గ్రామ చరిత్ర, వరుస ఘటనల వెనుక ఉన్న రహస్యాలు క్రమంగా బయటపడతాయి. సస్పెన్స్‌తో పాటు హారర్ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేయడం సినిమా ప్రధాన ఆకర్షణగా నిలిచింది.కొత్తదనం ఉన్న కథనాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారనడానికి 'శంబాల' ఒక ఉదాహరణగా నిలిచింది. ఆది సాయికుమార్‌కి ఇది కేవలం హిట్ మాత్రమే కాకుండా, కెరీర్‌లో మళ్లీ బలమైన స్థానం తీసుకొచ్చిన సినిమా అని చెప్పొచ్చు. చిన్న సినిమాగా వచ్చి, సైలెంట్‌గా విజయం సాధించిన 'శంబాల' ఇప్పుడు ట్రేడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

## సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు'తో రాబోతున్న మీనాక్షి చౌదరి .. పెళ్లి రూమర్స్‌పై పూర్తి క్లారిటీ



టాలీవుడ్‌లో తనదైన గుర్తింపుతో దూసుకెళ్తున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి ఈ సంక్రాంతికి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. నవీన్ పోలిశెట్టితో కలిసి నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' జనవరి 14న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడగా, ప్రమోషన్స్‌లో భాగంగా మీనాక్షి ఇచ్చిన తాజా ఇంటర్వ్యూ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ ఇంటర్వ్యూలో ఆమె తన కెరీర్, పాత్రల ఎంపిక, అలాగే వ్యక్తిగత జీవితం గురించి వస్తున్న రూమర్స్‌పై స్పష్టంగా స్పందించారు. ఇటీవల 'లక్కీ భాస్కర్' చిత్రం తర్వాత తల్లి పాత్రలు చేయనని మీనాక్షి వ్యాఖ్యానించారంటూ ప్రచారం జరిగింది. ఈ విషయంపై ప్రశ్నించగా ఆమె స్పష్టంగా ఖండించారు."అలాంటి కామెంట్స్ నేను ఎక్కడా చేయలేదు. రూమర్స్‌ను ఎలా సృష్టిస్తారో నాకు అసలు అర్థం కావడం లేదు. నేను చెప్పని మాటలను నా పేరుతో ప్రచారం చేయడం బాధగా ఉంది" అని ఆమె అన్నారు. తన పాత్రల ఎంపికపై కూడా మీనాక్షి క్లారిటీ ఇచ్చారు. "నేను ఎప్పుడూ కథకు, పాత్రకు ప్రాధాన్యం ఇస్తాను. కథ బాగుంటే, పాత్రకు బలం ఉంటే అది ఏ క్యారెక్టర్ అయినా చేయడానికి సిద్ధమే. హీరోయిన్, సపోర్టింగ్, క్యారెక్టర్ రోల్స్ అన్న భేదం నాకు లేదు" అని తెలిపారు. ఇటీవల మీనాక్షి పెళ్లి గురించి మీడియాలో, సోషల్ మీడియాలో జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి. టాలీవుడ్‌కు చెందిన ఓ యువ హీరోతో ఆమె ప్రేమలో ఉన్నారని, ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని కథనాలు వచ్చాయి. దీనిపై మీనాక్షి కాస్త భావోద్వేగంగా స్పందించారు.నేను పెళ్లి చేసుకోబోతున్నానని ఎన్నో వార్తలు చూశాను. నిజంగా ఈ రూమర్స్ విని అలసిపోయాను. వాటిలో ఎలాంటి నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకునే ఆలోచనలో లేను" అని తేల్చిచెప్పారు.




## ది రాజాసాబ్' నుంచి ఆ రెండు సీన్లు కట్.. రన్‌టైమ్ ఎంతంటే?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన తొలి హారర్ కామెడీ థ్రిల్లర్ 'ది రాజాసాబ్'. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. విలన్ పాత్రలో సంజయ్‌దత్ కనిపించబోతున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫ్యాన్స్ కోసం ఒకరోజు ముందే..అనగా జనవరి 8న సాయంత్రమే ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఇటీవల ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ మూవీ రన్ టైమ్ బయటకు వచ్చింది. ఈ సినిమా రన్‌టైమ్ 189 నిమిషాలు. అంటే 3 గంటల 9 నిమిషాల నిడివితో ప్రేక్షకులను అలరించబోతుంది. ఇక ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చిన సెన్సార్ సభ్యులు.. సినిమా మొత్తంలో రెండు కట్స్ మాత్రమే చెప్పారట. సినిమాలో తల నరికే సీన్‌తో పాటు నేలపై ఎక్కువ రక్తం కనిపించే సన్నివేశాన్ని తొలగించాలని సూచించారు. దీంతో ఆ రెండు సీన్స్ సినిమాలో నుంచి తొలగించిన 189 నిమిషాల నిడివితో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారట. బాహుబలి తర్వాత పాన్ ఇండియా సినిమాలన్నీ దాదాపు మూడు గంటల నిడివితోనే రిలీజ్ అవుతున్నాయి. బాహుబలి తర్వాత ప్రభాస్ నుంచి వచ్చిన చిత్రాలన్నీ దాదాపు ఎక్కువ రన్‌టైమ్‌నే కలిగి ఉన్నాయి. ఇప్పుడు ది రాజాసాబ్ కూడా అత్యధిక నిడివితో విడుదల కాబోతుంది. హారర్ కామెడీతో ప్రేక్షకులను మూడు గంటలు కూర్చోబెట్టడం కాస్త రిస్కే. ఏమాత్రం తేడా వచ్చిన ఫలితం తారుమారు అవుతుంది. 'రాజాసాబ్' మాత్రం రిస్క్ చేసి మరీ పెద్ద నిడివితో వస్తున్నాడు. ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

## బాలయ్య సినిమా నుండి స్టార్ హీరోయిన్ ఔట్.. అదే కారణమా?




తెలుగు సినీ పరిశ్రమలో ఎనర్జీకి, మాస్ ఇమేజ్‌కు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన నటుడు నందమూరి బాలకృష్ణ. కెరీర్ నాలుగు దశాబ్దాలు దాటినా ఆయన జోరు మాత్రం ఏమాత్రం తగ్గలేదు. ఇటీవలి కాలంలో బాలయ్య చేస్తున్న సినిమాలు చూస్తే, ఆయన అభిమానులే కాదు సాధారణ ప్రేక్షకులు కూడా ఆశ్చర్యపోతున్నారు. 'అఖండ', 'వీర సింహారెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహరాజ్' , అఖండ 2 వంటి చిత్రాలతో యాక్షన్‌తో పాటు భావోద్వేగాలను సమర్థంగా ప్రేక్షకులకు చేరువ చేశారు. అఖండ తొలి భాగం సాధించిన ఘన విజయం నేపథ్యంలో అఖండ 2 చిత్రం చేసిన బాలయ్య రీసెంట్‌గా ఈ చిత్రంతో ప్రేక్షకులని పలకరించారు. ఈ మూవీ ఓ మోస్తరు విజయాన్ని సాధించింది. ఇక ఇప్పుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చిత్రం చేస్తుండగా, ఈ చిత్రాన్ని చీదీఖ111గా పిలుస్తున్నారు. ఇంతకుముందు ఈ కాంబినేషన్‌లో వచ్చిన 'వీర సింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసింది. బాలయ్య స్క్రీన్ ప్రెజెన్స్, పవర్‌ఫుల్ డైలాగ్స్, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అదే జోరును మరింత భారీ స్థాయిలో కొనసాగించాలనే ఉద్దేశంతో ఈసారి మరింత బలమైన కథతో ముందుకు వస్తున్నారని చిత్ర బృందం చెబుతోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సతీష్ కిలారు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఇది చారిత్రక నేపథ్యంతో కూడిన యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటుందని సమాచారం. బాలకృష్ణ ఇందులో రెండు విభిన్న కాలాల్లో కనిపించే పాత్రలు చేయనున్నారని, అందులో ఒకటి రాజుగా ఉండే పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని టాక్ వినిపిస్తోంది. ఈ అంశమే అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. హీరోయిన్ ఎంపిక కూడా ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. బాలయ్య సరసన లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమాలు మంచి విజయాలు సాధించడంతో, ఈ జోడీ మళ్లీ తెరపై కనిపించబోతుండడం వార్త అభిమానుల్లో ఆనందాన్ని నింపింది. గత ఏడాది నవంబర్ 26న నయనతారను హీరోయిన్‌గా అధికారికంగా పరిచయం చేస్తూ మేకర్స్ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. అయితే ఇప్పుడు ఈ భామ తప్పుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. స్క్రిప్ట్ దశలో భారీ బడ్జెట్ అవుతుండడం, నయన్‌కి దాదాపు 8 కోట్ల రెమ్యునరేషన్ ఇవ్వాల్సి ఉండడం, మేకర్స్‌ని ఆలోచనలో పడేసిందట. వేరే హీరోయిన్ అయితే రెండు కోట్లతో అయిపోతుందని అనుకుంటున్నారట.



## జన నాయగన్ రిలీజ్ టైం.. మద్రాస్ హైకోర్టుకు విజయ్..!

కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ నటిస్తున్న చిత్రం జన నాయగన్ తెలుగులో ప్రజల నాయకుడు టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీ జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉంది. అయితే జననాయగన్ మూవీకి సెన్సార్ బోర్డ్ సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో విజయ్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కారణాలతో సినిమాకు ఇబ్బందులు కలిగిస్తున్నారని టీవీకే ఆరోపిస్తోంది. కాగా విజయ్ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు మధ్యాహ్నం విచారించనుంది. కార్తీ (ఖాకీ) ఫేం హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్నఈ చిత్రం తెలుగులో జన నాయకుడు టైటిల్ తో వస్తోంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం.. విజయ్ టీం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించడం అభిమానులను కలవర పెడుతోంది. ఇంతకీ జననాయగన్ అనుకున్న టైంకు థియేటర్లలోకి వస్తుందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు అభిమానులు, సినీ జనాలు. ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీ రోల్‌లో కనిపించనున్నారు. మమితా బైజు, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్, నరైన్, ప్రియమణి ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన పాటలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇటీవల మలేసియాలో 'జన నాయగన్' ఆడియో లాంచ్ కార్యక్రమం గ్రాండ్‌గా జరిగిందని తెలిసిందే. మొత్తంగా దళపతి విజయ్ కెరీర్‌కు ముగింపు పలికే ఈ సినిమా ఎలాంటి స్పందన రాబట్టుకుంటునేది ఆసక్తికరంగా మారింది.

# బిజినెస్

## హెచ్‌పీసీఎల్ విశాఖ రిఫైనరీలో ఆర్‌యూఎఫ్



హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), తన విశాఖపట్నం రిఫైనరీలో అవశేషాల అప్‌గ్రేడేషన్ కేంద్రాన్ని (ఆర్‌యూఎఫ్) ప్రారంభించింది. ఫలితంగా ప్లాంటు డీప్-కన్వర్షన్ సామర్థ్యం, డిస్టిలేట్ ఉత్పత్తి, లాభదాయకత గణనీయంగా పెరిగాయని తెలిపింది. డిస్టిలేట్ ఉత్పాదకత 10% అధికమవుతుందని పేర్కొంది. ఏటా 3.55 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంటులో దేశంలోనే తొలి అవశేష హైడ్రోక్రాకింగ్ యూనిట్, ప్రపంచంలోనే తొలి ఎల్‌సీ-మ్యాక్స్ యూనిట్ ఉన్నాయి. ముడిచమురులో తక్కువ విలువైన భాగాన్ని కూడా, 93% అధిక విలువైన పెట్రోలియం ఉత్పత్తులుగా ఇవి మార్చగలవని సంస్థ వివరించింది. చమురు శుద్ధి సంక్లిష్టతను మెరుగుపరచడంలో, దిగుమతి చేసుకున్న ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో ఈ ప్రాజెక్ట్ ఒక ప్రధాన అడుగు అని తెలిపింది.

## ఎల్‌ఐసీ నుంచి జీవన్ ఉత్సవ్ సింగిల్ ప్రీమియం ప్లాన్




ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్‌ఐసీ (ఒఎఅ) జీవన్ ఉత్సవ్ పేరిట సింగిల్ ప్రీమియం ప్లాన్‌ను ప్రకటించింది. జనవరి 12 నుంచి దీని విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది. నాన్ పార్టిసిపేటింగ్, నాన్‌లింక్డ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, పూర్తి జీవితకాలానికి బీమా అందించే ప్లాన్ ఇది. ప్రీమియం, ఇతర వివరాలు వెల్లడించలేదు. జీవన్ ఉత్సవ్ పేరిట రెండేళ్ల క్రితం ఓ పాలసీని ఎల్‌ఐసీ తీసుకొచ్చింది. దానికే మార్పులు చేసి సింగిల్ ప్రీమియంగా తీసుకొచ్చే అవకాశం ఉంది. ఒకసారి పాలసీని కొనుగోలు చేస్తే జీవితాంతం ఆదాయం పొందొచ్చున్నమాట.పాలసీ పునరుద్ధరణకు అవకాశంమరోవైపు లాప్స్ అయిన పాలసీలను పునరుద్ధరించుకునే అవకాశం కల్పిస్తూ ప్రత్యేక పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఎల్‌ఐసీ చేపట్టింది. ప్రీమియం చెల్లింపుల గడువు దాటి, కాలవ్యవధి పూర్తికాని పాలసీలను ఈ కార్యక్రమంలో భాగంగా పునరుద్ధరించుకోవచ్చు. జనవరి 1 నుంచి మార్చి 2 వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఇందులోభాగంగా ఆలస్య రుసుము విషయంలోనూ రాయితీ ఇస్తున్నట్లు ఎల్‌ఐసీ ప్రకటించింది. నాన్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లపై గరిష్ఠంగా 30 శాతం (రూ.5వేల వరకు), మైక్రో ఇన్సూరెన్స్ ప్లాన్లపై నూరు శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపింది. ప్రీమియం చెల్లింపులు నిలిచిపోయి ఐదేళ్లు లేదా అంతకంటే తక్కువ సమయం ఉన్న పాలసీలను మాత్రమే పునరుద్ధరించుకోవచ్చని ఎల్‌ఐసీ స్పష్టం చేసింది.

# నిబంధనల అమలుకే బోర్డులు

**హైదరాబాద్:** 'దేశ కార్పొరేట్ రంగంలో, అగ్రశ్రేణి సంస్థల బోర్డులు నిబంధనల అమలుకే పరిమితం అవుతున్నాయి. కంపెనీల భవిష్యత్తును తీర్చిదిద్దే వ్యూహ రచనల్లో చురుకైన పాత్ర పోషించడం లేదు' అని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) నివేదిక వెల్లడించింది. 'ది బోర్డ్స్ లుకింగ్ గ్లాస్' పేరుతో విడుదల చేసిన కార్పొరేట్ గవర్నెన్స్ రిపోర్టు 2025 ప్రకారం.. 17% బోర్డులు మాత్రమే కంపెనీ వ్యూహాలను రూపొందించడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాయి. మిగిలిన 83% బోర్డులు.. కంపెనీ నిర్వహణలో చురుకైన పాత్ర పోషించకుండా, నిష్క్రియగా ఉండిపోతున్నాయని స్పష్టం చేసింది. బీఎస్ఈ 500 కంపెనీల్లోని 200 మందికి పైగా డైరెక్టర్ల అభిప్రాయాలను సేకరించి ఈ నివేదిక రూపొందించినట్లు ఐఎస్‌బీ వెల్లడించింది. ప్రొఫెసర్లు సంజయ్ కల్లాపూర్, నిర్మాల్య కుమార్, హరీష్ రాయ్ చందానీ సారథ్యంలో ఈ అధ్యయనం జరిగింది. సమీక్షించడంతోనే సరి..ఈ నివేదిక ప్రకారం 98% మంది డైరెక్టర్లు తమ బోర్డులు నిబంధనలను పాటించడంలో పరిణతి సాధించాయని భావిస్తున్నారు. భవిష్యత్తు అవసరాలను గుర్తించి, వ్యూహాత్మక మార్గదర్శకత్వం చేయడంలో మాత్రం బోర్డులు వెనకబడి ఉన్నాయి. యాజమాన్యం సిద్ధం చేసిన ప్రణాళికలను సమీక్షించడం మినహా, తాము అదనంగా ఇచ్చే సూచనలు చాలా పరిమితంగానే ఉన్నాయని 36% మంది డైరెక్టర్లు అంగీకరించారు. బోర్డులో పని అంటే.. సమావేశాలకు హాజరవ్వడం మాత్రమే కాదని, నిర్మాణాత్మక చర్చలు, స్వతంత్ర ఆలోచనలు ఉండాలని నిర్మాల్య కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సమర్థ పర్యవేక్షణ నిమిత్తం, డైరెక్టర్లు ముందస్తు జాగ్రత్తలతో రిస్కులను అంచనా వేయాలని సంజయ్ కల్లాపూర్ సూచించారు.స్పష్టత



లోపిస్తోందిబోర్డు సభ్యులు - కంపెనీ సీఈఓ మధ్య ఉండాల్సిన స్పష్టత, నిజాయితీ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సీఈఓలకు నచ్చని అభిప్రాయాలను వెల్లడించేందుకు డైరెక్టర్లు వెనకాడుతున్నారు. 38% మంది మాత్రమే ఈ విషయంలో స్పందిస్తున్నారు. సంస్థల్లో పారదర్శకతకు ఆధారమైన ప్రజావేగు, విజిలెన్స్ యంత్రాంగాల విషయంలో 22% బోర్డులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి. నిబంధనల అమలు కోసం చేసే ప్రక్రియ లుగానే చూస్తున్నారు మినహా, నమ్మకాన్ని పెంపొందించే సాధనాలుగా వీటిని పరిగణించడం లేదు. భారతీయ కార్పొరేట్ బోర్డుల్లోని స్వతంత్ర డైరెక్టర్లు తమ పనితీరును, నైతికతను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని పరిశో ధకుడు హరీష్ రాయ్ చందానీ పేర్కొన్నారు. నివేదికలోని ఇతర అంశాలేమిటంటే.. ప్రతి ముగ్గురు డైరెక్టర్లలో ఒకరు బోర్డు సమావేశాలకు తగినంతగా సిద్ధం కావడం లేదు.అయిదుగురు డైరెక్టర్లలో ఇద్దరికి కంపెనీ లక్ష్యాలపై సరైన అవగాహన లేదు.ఆరుగురు డైరెక్టర్లలో ఒక్కరు మాత్రమే బయట జరిగే పరిణామాలను పరిగణనలోకి తీసుకుని, చర్చల్లో వినిపిస్తున్నారు.

# ప్రత్యేక ధరలను ప్రకటించిన యమహా

యమహా మోటార్ తన 70వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా, ఇండియా యమహా మోటార్ జనవరి 5 నుంచి అమల్లోకి వచ్చేలా యమహా ఫీ15 సిరీస్‌పై ఫీ. 5,000 ప్రత్యేక ధర ప్రయోజనాన్ని ప్రకటించింది. ఈ వార్షికోత్సవ ఆఫర్‌తో, యమహా ఫీ15 సిరీస్ ధర ఇప్పుడు ఫీ. 1,50,700 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) నుండి ప్రారంభమవుతుంది. ఐకానిక్ స్పోర్ట్ మోటార్‌సైకిళ్లను మరింత విస్తృతంగా ఔత్సాహికులకు అందుబాటులోకి తీసుకురావాలనే యమహా నిబద్ధతను ఇది మరింత బలపరుస్తుంది.ప్రారంభం నుంచే, యమహా ఫీ15 భారతదేశంలో ఎంట్రీ-లెవల్ పెర్ఫార్మెన్స్ మోటార్‌సైకిల్ విభాగాన్ని కొత్త దిశగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోంది. రేసింగ్ నుంచి ప్రేరణ పొందిన డిజైన్, అత్యాధునిక సాంకేతికత మరియు రోజువారీ వినియోగానికి అనుకూలమైన రైడబిలిటీతో, దేశవ్యాప్తంగా యువ రైడర్లలో విస్తృత గుర్తింపు మరియు బలమైన ఆదరణను సంపాదించింది. భారతదేశంలో ఇప్పటివరకు ఒక మిలియన్ యూనిట్లకు పైగా ఉత్పత్తి కావడంతో, ఫీ15 యమహా యొక్క బలమైన తయారీ సామర్థ్యాలకు ప్రతీకగా నిలవడమే కాకుండా, భారతీయ మోటార్‌సైక్లింగ్ సంస్కృతితో బ్రాండ్‌కు ఉన్న లోతైన అనుబంధాన్ని కూడా ప్రతిబింబిస్తుంది.యమహా యొక్క అధునాతన 155 సిసి లిక్విడ్-కూల్డ్, ఫ్యూయల్- ఇంజెక్టెడ్ ఇంజిన్‌కు బ్రాండ్‌కు చెందిన డయాసిల్ సిలిండర్ టెక్నాలజీ మరియు ప్రఖ్యాత డెల్టాబాక్స్ ఫ్రేమ్ మద్దతు ఇవ్వడంతో, ఫీ15 పనితీరు మరియు హ్యాండ్లింగ్ ప్రమాణాలను నిరంతరం కొత్త స్థాయికి తీసుకెళుతోంది. ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, అసిస్ట్ & స్లిప్పర్ క్లచ్, ఎంపిక చేసిన వేరియంట్లలో క్విక్ షిఫ్టర్, అప్సైడ్-డౌన్ ఫ్రంట్ ఫోర్కులు మరియు లింక్-టైప్ మోనోక్రాస్ సస్పెన్షన్ వంటి అధునాతన ఫీచర్లతో, ఈ మోటార్‌సైకిల్ తన సెగ్మెంట్‌లో ముందంజలో ఉన్న పనితీరును అందిస్తుంది. ట్రాక్ నుంచి ప్రేరణ పొందిన డిజైన్ మరియు స్పష్టమైన



రేసింగ్ డీఎన్ఏతో, యమహా ఫీ15 సిరీస్ భారతదేశంలో అత్యంత ఆకాంక్షితమైన, పనితీరు-కేంద్రిత మోటార్‌సైకిళ్లలో ఒకటిగా తన స్థానాన్ని మరింత బలపరుస్తోంది.

# స్పోర్ట్స్

## దుమ్మురేపిన హైదరాబాదీ బ్యాటర్..

# అమన్ రావ్ డబుల్ సెంచరీ

**రాజ్‌కోట్:** విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాదీ బ్యాటర్ అమన్ రావ్ దుమ్మురేపాడు. డబుల్ సెంచరీతో హడలెత్తించాడు. బెంగాల్‌తో రాజ్‌కోట్‌లో జరిగిన మ్యాచ్‌లో బౌండరీలో మోత మోగించాడు. కేవలం 154 బంతుల్లోనే అతను 200 పరుగులు చేశాడు. అతని డబుల్ సెంచరీలో 12 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. అమెరికాలో పుట్టిన హైదరాబాదీ బ్యాటర్ అమన్ రావ్.. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు సొంతం చేసుకున్నది. అయితే లిస్ట్ ఏ మ్యాచుల్లో తొలి సారి అతను సెంచరీ చేశాడు. ఇది అతనికి కేవలం మూడో మ్యాచ్ మాత్రమే. షమీ, ఆకాశ్ దీప్, ముఖేశ్ కుమార్ లాంటి బలమైన బౌలర్లు ఉన్న బెంగాల్ జట్టుపై అమన్ రావ్ డబుల్ సెంచరీ కొట్టడం విశేషం. టాస్ గెలిచిన బెంగాల్ జట్టు.. హైదరాబాద్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే ఇన్నింగ్స్ ఆఖరి బంతికి సిక్సర్ కొట్టిన అమన్ రావు.. తన ఖాతాలో డబుల్ సెంచరీ వేసుకున్నాడు. ఆకాశ్ దీప్, షమీ, ముఖేశ్ బౌలింగ్‌లో అతను 120 రన్స్ స్కోర్ చేశాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఈ సీజన్‌లో ఇది రెండో డబుల్ సెంచరీ. ఒడిశా బ్యాటర్ స్వస్తిక్ సమల్ కూడా డబుల్ సెంచరీ బాదిన విషయం తెలిసిందే.



## విజయ్ హజారే ట్రోఫీ 'విజేత' బీహార్



విజయ్ హజారే ట్రోఫీ 2025-26 సీజన్ ప్లేట్ గ్రూప్ విజేతగా బీహార్ నిలిచింది. మంగళవారం రాంచీ వేదికగా జరిగిన ఫైనల్‌లో 6 వికెట్ల తేడాతో మణిపూర్‌ను చిత్తు చేసిన బీహార్.. ఈ దేశవాళీ వన్డే టోర్నీ టైటిల్‌ను ముద్దాడింది. ఈ తుది పోరులో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన మణిపూర్ 47.5 ఓవర్లలో కేవలం 169 పరుగులకే కుప్పకూలింది. బీహార్ స్పిన్నర్ షకీబ్ ఖాన్ ఏకంగా 7 వికెట్లు పడగొట్టి మణిపూర్ పతనాన్ని శాసించాడు. అతడితో పాటు హిమాన్షు తివారీ 3 వికెట్లు సాధించాడు. మణిపూర్ బ్యాటర్లలో ఉలెనయ్ ఖ్వైరక్‌పమ్(61), ఫిరోయిజామ్ జోటిన్(51) హాఫ్ సెంచరీలతో రాణించారు. అనంతరం 170 పరుగుల లక్ష్యాన్ని బీహార్ కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 31.2 ఓవర్లలో ఛేదించింది. బీహార్ బ్యాటర్లలో ఆయుష్ లోహరుక 75 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. మంగల్ మహరోర్(32), ఆకాష్ రాజ్(20) రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షకీబ్ ఖాన్‌కు దక్కగా.. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఫిరోయిజామ్ జోటిన్ నిలిచాడు. కాగా ఈ సీజన్‌లో బీహార్ జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. లీగ్ దశలో ఆడిన 5 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరింది. ఫైనల్‌లో కూడా అదే జోరును కొనసాగించింది. ముఖ్యంగా ఈ టోర్నీలో అరుణాచల్ ప్రదేశ్‌పై బీహార్ 574 పరుగుల భారీ స్కోరు చేసి ప్రపంచ రికార్డు సృష్టించింది. అదేవిధంగా 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ బీహార్ తరఫున కేవలం 36 బంతుల్లోనే సెంచరీ సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. అయితే జాతీయ విధుల కారణంగా టోర్నీ మధ్యలోనే వైభవ్ వైదొలిగాడు.

## దీప్తి శర్మకు భారీ షాక్

ఐసీసీ మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ అన్నాబెల్ సదర్లాండ్ తిరిగి అగ్రస్థానాన్ని అధిరోహించింది. తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తీ శర్మను వెనక్కి నెట్టి నంబర్ వన్ స్థానాన్ని సదర్లాండ్ కైవసం చేసుకుంది. సదర్లాండ్ 736 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా.. దీప్తీ శర్మ(735) రెండో స్థానంలో ఉంది. దీప్తికి ఆసీస్ ప్లేయర్‌కు కేవలం ఒక్క పాయింట్ మాత్రమే తేడా ఉంది. ఇటీవల శ్రీలంక మహిళలతో జరిగిన టీ20 సిరీస్‌లో శర్మ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయకపోవడంతో తన టాప్ ర్యాంక్‌ను కోల్పోవల్సి వచ్చింది. ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆమె కేవలం 5 వికెట్లు మాత్రమే పడగొట్టింది. మరోవైపు, భారత బౌలర్లు రేణుకా సింగ్ ఠాకూర్ ఐదు స్థానాలు దిగజారి 11వ స్థానానికి, రాధా యాదవ్ రెండు స్థానాలు తగ్గి 18వ స్థానానికి పడిపోయారు. ఇక బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మాత్రం మన అమ్మాయిలు అదరగొట్టారు. శ్రీలంకతో సిరీస్‌లో దుమ్మురేపిన భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ రెండు స్థానాలు ఎగబాకి



13వ ర్యాంకుకు చేరుకుంది. ఈ సిరీస్‌లో వరుసగా మూడు హాఫ్ సెంచరీలు బాదిన షఫాలీ తన 6వ స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హైదరాబాద్ క్రికెటర్ అరుంధతీ రెడ్డి సత్తాచాటింది. ఆల్ రౌండర్ల జాబితాలో ఆమె ఏకంగా 44 స్థానాలు ఎగబాకి 21వ స్థానానికి చేరుకుంది.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI** :TEL TEL / 2023/ 84132